




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం 15 నవంబర్ 2025

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08


# సైబర్ ముఠా అరెస్ట్

## నగదు, సెల్ ఫోన్స్, బ్యాంకు పాస్ బుక్స్ స్వాధీనం

### ఎస్పీ నచికేత్ విశ్వనాథ్



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** వేంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన డిజిటల్ అరెస్ట్ కేసులో 12 మంది అంత ర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసినట్టు ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్రాష్ట్ర ముఠా సభ్యులైన ముంబాయి నుంచి ఒకరు, రాజస్థాన్ నుంచి ఒకరు, ప్రకాశం జిల్లా నుంచి 6 మంది, కడప జిల్లా నుంచి తెలంగాణ నుంచి ఒకరిని శుక్రవారం వేంపల్లి బైపాస్ రోడ్డులో ఉన్న హనుమాన్ జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.12.58 లక్షలు నగదు, 17 సెల్ ఫోన్లు, 13 బ్యాంకు పాస్ బుక్కులు, ఆరు చెక్కు బుక్కులు, 52 ఏటీఎం కార్డులు, 16 సిమ్ కార్డ్స్, ..మిగతా 2పేజీలో

## ప్రజలపై ఏమాత్రం..

# చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

### వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వానికి ప్రజలపై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి హయాంలో పేదల పట్ల చిత్తశుద్ధి కలిగిన నేతగా మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. అయితే వీటిని ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ప్రైవేటికర ణకు పూనుకుందన్నారు. వైసిపి కోటి సంతకాల సేకరణ ద్వారా ప్రజా గొంతుకను వినిపించి, పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడితే రాష్ట్రంలోని ప్రధాన పత్రికలకీ కనపడలేక పోవడం ..మిగతా 2పేజీలో




## అంతర్జాతీయ ప్రమాణాలతో

# అభివృద్ధి

- త్వరలో జిల్లా ప్రజలకు అధునాతన విమానయాన సేవలు
- ఎయిర్‌పోర్టు విస్తరణకు మరో 75 ఎకరాల భూసేకరణ..
- నైట్ ల్యాండింగ్.. న్యూ టెర్మినల్ బిల్డింగ్..
- ప్రధాన రహదారి నుంచి టెర్మినల్ వరకు బ్యాటరీ కార్
- కడప ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

కడప ఎయిర్‌పోర్టు ఇక అంతర్జాతీయ ప్రమాణాలు అందుకోనుంది. జిల్లా ప్రజలకు త్వరలో అధునాతన విమాన యాన సర్వీసులు చేరువ కానున్నాయని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. ఎయిర్ పోర్ట్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్, కడప నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పొదార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కడప ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్టు నూతన టర్మినల్ బిల్డింగ్ కు నూతన రహదారుల ఏర్పాటు, అధునాతన స్నాక్ బార్ అండ్ ఫుడ్ ఫెసిలిటీ, ఎయిర్ పోర్ట్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు, మెరుగైన కార్గో సర్వీసులు, వాణిజ్య పరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఫ్లయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్.టీ.ఓ.) ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెన్స్, రిపేర్ అండ్ ఓవరాల్ (ఎం.ఆర్.ఓ.) తదితర అంశాలపై ఎయిరోడ్రమ్ చైర్మన్, కమిటీ సభ్యులతో కలిసి సమీక్షించారు. పలు సూచనలు చేశారు.

2 పేజీలో



## అట్టహాసంగా చింతకొమ్మదిన్నె గంగమ్మ దేవాలయం

# సభ్యుల ప్రమాణ స్వీకారం



5లో

## స్టార్టప్ కడప నిర్మాణ...

# పనుల పరిశీలన



2లో

## జిల్లాలో ఘనంగా బాలల

# దినోత్సవ వేడుకలు



మరిన్ని వార్తలు లోపలి పేజీల్లో

# సైబర్ ముఠాను అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)



ఆరు ఆధార్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నరసింహ, పియూష్ తేలి, రవిచంద్ర, భూపతి ప్రశాంత్, అన్నపురెడ్డి పోతురాజు, పెద్ద బ్రహ్మారెడ్డి, వెంకటరెడ్డి, సి.బ్రహ్మారెడ్డి, నాగేంద్ర, విష్ణువర్ధన్, సాయి నిఖిల్ కుమార్ రెడ్డి, అఖిల్ లను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని చెప్పారు. జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాల ని, ఏవైనా అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే వెంటనే జిల్లా పోలీస్ సైబర్ క్రైమ్ వాట్సాప్ నెంబర్ 91 211 00 686కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖలో డిజిటల్ అరెస్టులు అనే పదానికే తావు లేదని స్పష్టం చేశారు. ఏవైనా నేరాలు ఉంటే పోలీసులు ఇంటి వద్దకే వచ్చి అరెస్టు చేస్తారని, డిజిటల్ అరెస్టులు సైబర్ నేరగాళ్ల పన్నాగమని హెచ్చరించారు. కేసు చేదించడంలో ప్రతిభ చూపిన పులివెందుల డిఎస్పి మురళి, వేంపల్లి సీఐ నరసింహులు, ఎస్సై రంగారావు, సైబర్ క్రైమ్ సీఐ మధు మల్లేశ్వర్ రెడ్డి, ఎస్సై జీవన్ రెడ్డి, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో ఏఎస్పీ ప్రకాష్ బాబు, పులివెందుల డిఎస్పి మురళి పాల్గొన్నారు.

# ప్రజలపై ఏమాత్రం చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

దురదృష్టకరమన్నారు. అసలు ప్రజల పక్షాన ఉన్నారా! లేక పాలక పక్షాన ఉన్నారా! అని ప్రశ్నించారు. అలాగే కల్తీ నెయ్యిపై ప్రచారం చేస్తున్నారని, వీరిని సూటిగా ప్రశ్నిస్తున్నా అని అన్నారు. గత అక్టోబర్ నెలలో 2 లక్షల కేజీల గోమాంసం విశాఖలో పట్టుబడిందని, బిజెపి గోవధను తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం, బిజెపికి మిత్రపక్షమని, ఆ గోవధ మాంసంపై ఏవిధమైన చర్యలు తీసుకున్నారు, ఎంత మందిని అరెస్టు చేశారు అని వీటిపై ఆ పత్రికలు ప్రశ్నించారా? అని నిలదీశారు. పవన్ కళ్యాణ్ వీటి పట్ల ప్రశ్నించారా అని అడిగారు. ఏపి సిఎం చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, సూపర్ సిక్స్ హామీల్లోని ప్రధానమైన ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి ని అమలుకు నోచుకోలేదన్నారు. వీటి అమలుకు ఏమాత్రం ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. అలాగే వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులు పండించిన ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లోని అన్నదాత సుఖిభవ కింద ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తామని చెప్పి, గడిచిన 18 నెలల్లో కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చి, ఇంతవరకు మిగిలిన వాటిపై అతిగతి లేదన్నారు. ఓవైపు రాష్ట్రంలో దారుణమైన పరిస్థితులు ఉంటే మరోవైపు ఏపి సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ పెట్టుబడుల కోసమని విదేశాలకు వెళ్తారన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు పెట్టుబడుల భాగస్వామ్య సదస్సు అని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారన్నారు. అలాగే బిజెపి ఎమ్మెల్యే ఆది నారాయణ రెడ్డి మెప్పు కోసం తాపత్రయం పడుతున్నారని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి తరుపున ప్రచారం చేశారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ చేయకుండా రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులు, కష్టాలపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

# స్టార్టప్ కడప నిర్మాణ పనుల పరిశీలన

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో నిర్మాణంలో ఉన్న పి-4 స్టార్టప్ కడప హబ్ సెంటర్ నిర్మాణ పనులను శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. సంబంధిత హౌసింగ్ ఇంజనీరింగ్ అధికారులతో నిర్మాణ పనులు పురోగతిపై సమీక్షించారు. పనులను నాణ్యతతో పాటు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడి రాజరత్నం, ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

# ప్లాస్టిక్ రహిత మండలం గా తీర్చిదిద్దాలి

## డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు



**ముద్దనూరు, మేజర్‌న్యూస్:** ముద్దనూరు మండలాన్ని ప్లాస్టి క్ రహిత మండలంగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని ముద్దనూరు డిప్యూటీ ఎంపీ డీవో వీరభద్రుడు తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా స్థాని క ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇక్కడి సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు మాట్లాడుతూ ముద్దనూరు మండలాన్ని ప్లాస్టిక్ రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాల న్నారు. పారిశుధ్య కార్యక్రమాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని తెలిపారు. వీటిపై ప్రజలకు అవగాహనను కల్పించా ల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ప్రతాపరెడ్డి, ఏపి ఎం అపర్ణ, ఏపీవో గంగయ్య ,ముద్దనూరు పంచాయతీ కార్యదర్శి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో ఎయిర్‌పోర్టు అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

**ఎయిర్ పోర్ట్ విస్తరణకు 75 ఎకరాల భూసేకరణ..**

ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. కడప విమానాశ్రయ అభివృద్ధిలో భాగంగా గతంలో చేసిన ప్రతిపాదనల ఆమోదం మేరకు.. ఎయిర్ పోర్ట్ విస్తరణకు 75 ఎకరాల భూసేకరణ, నైట్ ల్యాండింగ్ కోసం సదుపాయాలు, న్యూ టెర్మినల్ బిల్డింగ్ ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని ఈ విషయం జిల్లా ప్రజలకు శుభపరిణామం అన్నారు. అంతే కాకుండా ప్రయాణీకుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించేలా.. ఎయిర్ పోర్టులో ఒక ప్యాసింజర్స్ సలహాల బాక్సును ఏర్పాటు చేయాలని సూచించారు. ఎయిర్ పోర్టు ఎంట్రన్స్ వద్ద బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని కమిటీ దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా ఎయిర్ పోర్టు ప్రధాన ద్వారం నుండి టెర్మినల్ భవనం వరకు ప్రయాణీకులను చేర్చేందుకు ఎంపీ నిధుల ద్వారా ఆరు సీట్ల బ్యాటరీ కార్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ వెళ్ళలాంటే ఎప్పుడూ టికెట్స్ ఫుల్ అవుతున్న సందర్భాలు ఉన్నాయని... ఆ పరిస్థితిని అధిగమించేందుకు అదనంగా ఇంకో విమాన సర్వీసును కూడా అందించేందుకు ఇండిగో ఎయిర్ లైన్స్, కేంద్ర ప్రభుత్వాన్ని ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వారిని కూడా కోరుతామన్నారు.

**అంతర్జాతీయ స్థాయికి దీటుగా అభివృద్ధి..**

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన సేవారంగంలో ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని.. భారతీయ విమానాశ్రయాలను ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా విమానాశ్రయాల్లో ప్రయాణీకులకు సౌకర్యాలను మెరుగు పరుస్తోందన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ అభివృద్ధి పనుల్లో భాగంగా.. ఎయిర్ పోర్ట్ అథారిటీ, ఆర్అండ్‌బి, నేషనల్ హైవే, పోలీస్ శాఖలు జాయింట్ కమిటీగా ఏర్పాటై.. అందుకు సంబంధించిన రోడ్లు, రవాణా వ్యవస్థ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తుందన్నారు.

మౌలిక సదుపాయాల్లో భాగంగా.. ప్రధానంగా మెరుగైన రోడ్లు, నిరంతర నీటి సదుపాయాలను కల్పించాలన్నారు. ఏపీఎస్పీఎస్ లో భాగంగా కొరత ఉన్న భద్రతా సిబ్బందిని కుడా పూరించేందుకు సహకారం అందిస్తామన్నారు. ఏరో డ్రమ్ లో భద్రతా వాహనాల ఏర్పాటు కోసం.. రెవెన్యూ, కడప మున్సిపల్ కార్పోరేషన్, పోలీసు శాఖల సమన్వయ నిర్ణయంతో ముందుకు సాగడం జరుగుతుందన్నారు.

ఎయిర్ పోర్ట్ పరిసరాలను స్వచ్ఛంగా, పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచడంలో కడప మున్సిపల్ కమిషనర్, పంచాయతీ రాజ్ శాఖలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా.. పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏరో డ్రమ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరపున, జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**కట్టుదిట్టమైన భద్రతా చర్యలు..**

జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. ఎయిర్ పోర్టు పరిధిలో అన్ని రకాల భద్రతా చర్యలతో పాటు.. ఎయిర్ పోర్టు ఎదురుగా.. నేషనల్ హైవే మీద వాహనాల వేగాన్ని అరికట్టే చర్యలను కూడా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయిర్ పోర్ట్ డిజిఎం లు రాజేశ్వర్, తిరుమల మురగన్, ఆపరేషన్ ఇంచార్జ్ దామోదర్, సభ్యులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ మార్పులపై.. సాంకేతిక పర్యవేక్షణ

## జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** ఉద్యాన పంటల సస్యరక్షణ, వాతావరణ మార్పుల పర్యవేక్షణకు నూతన నూతన సాంకేతిక పరిజ్ఞానం మేళవింపు ఎంతో అవసరం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అభిప్రాయపడ్డారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో మైక్రో ఇరిగేషన్ ఉద్యాన పంటలకు ఐఓటీ సాంకేతికతను పరిచయం చేసే దిశగా క్రాపిన్ సంస్థ ప్రతినిధులతో వర్చువల్ గా, ఫసల్ సంస్థ ప్రతినిధులతో నేరుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించారు. ముందుగా.. క్రాపిన్ టెక్నాలజీ సొల్యూషన్స్ అనే మరో సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ విసి ద్వారా సమీక్షించారు. మైక్రో ఇరిగేషన్ ద్వారా పండించే పంటలకు అవసరమైన సస్యరక్షణ పర్యవేక్షణ చర్యలను చేపట్టే నూతన డివైజ్ కు సంబంధించిన వివరాలను ఆ సంస్థ ప్రతినిధులు ప్రవీణ్ రెడ్డి, నీరజ్ సాహు, వరుణ్ బానోత్ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం ఫసల్ సంస్థ ప్రతినిధులు.. ఆ సంస్థ అభివృద్ధి చేసిన ఐఓటీ ఆధారిత స్మార్ట్ వ్యవసాయ పరికరాల వినియోగం, వాటి ప్రయోజనాలు, అలాగే ఉద్యాన పంటలు మరియు కూరగాయ పంటల్లో ఆటోమేటెడ్ ఇరిగేషన్-ఫర్టిగేషన్ సిస్టమ్‌ల అమలు విధానాలపై జిల్లా కలెక్టర్ కు సమగ్రంగా వివరించారు. మట్టి తేమ, ఉష్ణోగ్రత, ఆర్ద్రత, ఆకు తేమ తదితర కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేసి రైతులకు శాస్త్రీయ సాగుపై చేపట్టాల్సిన నిర్ణయాలను తీసుకునేలా సహకరిస్తున్న ఐఓటీ డివైజ్డ్ సాంకేతిక పరికరం.. డ్రిప్ ఉపయోగించే ఉద్యాన రైతులకు ఎంతో ఉపయోగపడగలదని భావించారు. ఈ నూతన సాంకేతికత నీటి వినియోగ సమర్థతను పెంపుదల చేయడంతో పాటు ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉందన్నారు. వ్యాధుల ముందస్తు హెచ్చరికల ద్వారా పంటలకు రక్షణ, అలాగే పంట దిగుబడిలో పెరుగుదల వంటి ప్రయోజనాలు అందిస్తుందని వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆధునిక ఐఓటీ వ్యవసాయ సాంకేతికతను అభినందిస్తూ రైతులకు విశేషంగా ఉపయోగపడగలదని తెలిపారు. మైక్రో వెదర్ స్టేషన్స్, ఇరిగేషన్, డీసీజ్ మొదలైన పరిస్థితులను కనుగొనేందుకు.. జిల్లా ఉద్యానశాఖ మరియు వ్యవసాయశాఖ అధికారులు ఈ సాంకేతికతను రైతులకు కూడా పరిచయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రానాయక్, జిల్లా ఉద్యానశాఖ అధికారి సతీష్ కుమార్, ఏపీఎంఐపి పీడి వెంకటేశ్వర రెడ్డి, నేచురల్ ఫార్మింగ్ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, నీతి ఆయోగ్ యంగ్ ప్రొఫెషనల్స్, ఫసల్ టీమ్ తరపున అనిల్ నాయక్ (స్టేట్ హెడ్), విగ్నేష్ (టెర్రిటరీ మేనేజర్), ప్రదీప్ (ఏరియా సేల్స్ ఆఫీసర్-కడప) తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా విద్యాసంస్థల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన "ఎమ్మెల్సీ శ్రీ యం.వి. రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ పిల్లల దేశ భవిష్యత్తుకు పునాది రాళ్ళని పేర్కొన్నారు. అలాగే సాయిబాబా పాఠశాల యందు పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు మంచి నైతిక విలువలు, సురక్షితమైన విద్యా వాతావరణము కల్పించడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద లక్ష్యాలను సాధించాలని పిల్లలను మార్గనిర్దేశకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి స్థానిక కార్పోరేటర్ యం.వి. శ్రీదేవి గారు మాట్లాడుతూ, "మొక్కై వంగనిది మానై వంగునా" అనే సామెతను ఈ సంధర్భముగా గుర్తు చేసుకుంటూ, నేటి పిల్లలే రేపటి పౌరులు, అలాగే పిల్లలు వినయ విధేయతలతో కలిగి ఉండి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను తెలుసుకొని పైకి రావాలని తెలిపారు. సాయిబాబా విద్యాసంస్థల వైస్ చైర్మన్ యం.వి. సాయిసుధీర్ కుమార్ రెడ్డి గారు మట్లాడుతూ, ఈ రోజు విద్యావిధానంలో అనేక మార్పులు సంభవిస్తు న్నాయని, ఆ మార్పులకు అనుగుణంగా పిల్లలకు విద్యను అందిస్తున్నామని తెలిపారు. అలాగే చదువుతోపాటు అన్ని రంగాలలో కూడా అభివృద్ధి చెందాలని తెలిపారు. తదనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తదనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుబ్బరాయుడు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ

**విద్యను ప్రోత్సహిస్తున్న ఎన్నారై దాతల - శ్రీరామ్ కుమార్ రమ్య ప్రసూన**
**బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో వేడుకలు**
**ఎన్నారై దాతల సేవలు అభినందనీయం - ఎంఈఓ-2**



**కడప, మేజర్‌న్యూస్:** కడప జిల్లా అశోక్‌నగర్ ఎస్టీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి 2 షేక్ ఇర్షాద్ అహ్మద్ (ఎంఈఓ-2) ముఖ్య అతిథిగా హాజరై జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, తరువాత ఎన్నారై దాతలు శ్రీరామ్ కుమార్, రమ్య ప్రసూనా సహకారంతో విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు, వాల్‌క్లాక్‌లు, చదువుకు ఉపయోగపడే పరికరాలను యానాదయ్య, సుభాషిని, శంకర్, రామ్మోహన్ అందజేశారు, ఈ సందర్భంగా ఎంఈఓ-2 షేక్ ఇర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ చిన్నారుల ఆత్మీయ మిత్రుడు నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరం, చదువుకునే పిల్లలకు ఎన్నారై దాతలు చూపుతున్న సేవ అభినందనీయం, దాతల సహకారం వల్ల విద్యాభివృద్ధికి మరింత ప్రోత్సాహం లభిస్తోందని పేర్కొన్నారు..

# ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగిలించారు

**రైతు గంగా విష్ణు**




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని నరసింగపల్లి గ్రామానికి చెందిన గంగా విష్ణు అనే రైతు తన పొలంలో గురువారం రాత్రి ట్రాన్స్ఫార్మర్ దొంగలించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం పొలంలో సేద్యం చేపించాలని వెళ్ళగ ట్రాన్స్ఫార్మర్ కింద పడి ఉందని అందులోని రాగి మరియు ఆయిల్ తీసుకెళ్లి ఖాళీ బాక్స్ అక్కడ కిందపడేసి ఉన్నట్లు తెలిపారు. ఈ విషయంపై విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మరియు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు విష్ణు తెలిపారు.

# ఘనంగా నెహ్రూ పుట్టినరోజు వేడుకలు




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పండిట్ జవహర్లాల్ నెహ్రూ నవంబర్ 14 వ తేదీ పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని శ్రీ కృష్ణ శారద డిగ్రీ కళాశాల యందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల కరెస్పాండెంట్, మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని ఆయన 1889 నవంబర్ నెల 14వ తారీఖున తండ్రి మోతిలాల్ నెహ్రూ తల్లి స్వరూప రాణి లకు జన్మించడం జరిగిందనీ తెలిపారు. భారతదేశపు స్వాతంత్రం కోసం పోరాటం చేసిన ప్రముఖులలో నెహ్రూ ఒకరిని అలాగే భారతదేశానికి 17 సంవత్సరాలు ప్రధానిగా పనిచేశారని గుర్తు చేశారు.దేశం కోసం అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందని అన్నారు.నేటి బాలురే రేపటి పౌరులని నెహ్రూ తెలిపారని అందుకే ఆయన పుట్టిన రోజును జాతీయ బాలల దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయన తర్వాత కుమార్తె ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు కూడా ప్రధానులుగా పనిచేసి దేశం కోసం ప్రాణాలర్పించారని వారి త్యాగాలను భారత ప్రజలు ఎన్నడు మరువలేరని ఆయన అన్నారు. నేడు మన భారతదేశంలో అల్లర్లను, విధ్వంసాలను,మానవ బాంబులను తయారుచేసి మన దేశాన్ని విచ్ఛిన్నం చేయుటకు మన పక్కనున్న పాకిస్తాన్ మొదటి నుండి తీవ్రవాదులను పెంచి పోషిస్తూ మన దేశంలోకి అక్రమంగా పంపడం జరుగుతుంది. పహల్గాం, ఢిల్లీలో జరిగిన మరణ హోమం. భారత్ లో డాక్టర్లుగా పనిచేస్తూ మానవ బాంబులుగా తయారై మనుషులను చంపడం దారుణమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం గల దేశం భారత్ అని తెలిపారు. కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముసల్ రెడ్డిపల్లెలో ఘనంగా రుద్ర పూజ



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని ముసల్ రెడ్డిపల్లె గ్రామంలోని పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి అయ్యప్ప గృహమునందు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో పరమ పూజ్య రవిశంకర్ గురూజీ శిష్యులు స్వామి ఆనంద్ వేద పండితులు చంద్రశేఖర్ మున్నా శర్మ లచే మహా రుద్ర పూజ ఏర్పాటు చేయడం జరిగినది స్వామీజీ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో సద్భావముతో సంకల్పం చేసుకొని శివనామం జపిస్తూ మన చెవుల ద్వారా మననం చేసుకున్నట్లయితే సర్వ సౌకర్యాలు మానవులకు లభిస్తాయని తెలిపారు అలా కాకుండా మనసు ఒక చోట మనిషి ఒక చోట ఉంటే దాని ఫలితం మనం పొందలేమన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు గురు స్వాములు వెంకటరత్నం ప్రసాదు తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి అయ్యప్ప స్వాములకు సద్ది ఏర్పాటు చేశారు ఇంత గొప్ప రుద్రాభిషేకం మా ఇంట్లో ఏర్పాటు చేపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ స్వామీజీలకు వేదపండితులకు అర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్ నారాయణరెడ్డికి పరమ పూజ్య రవిశంకర్ గురూజీకి కృతజ్ఞతలు తెలిపారు.

# బ్రాహ్మణపల్లె హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జన్మదినమైన బాలల దినోత్సవాన్ని పులివెందుల మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణ పల్లె జిల్లాపరిషత్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మార్తమ్మ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. నవభారత నిర్మాత జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర ఉద్యమానికి చేసిన కృషిని, మొదటి ప్రధానమంత్రిగా దేశానికి చేసిన సేవలను వివరిస్తూ, పిల్లలంటే ఆయనకు చాలా ఇష్టం కనుక ఆయన జన్మదినోత్సవాన్ని దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటారని, స్వాతంత్రం సిద్ధించిన తొలినాళ్లలో విభజిత భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ఆయన చేసిన కృషి అమూల్యమైనదని, ఆధునిక భారతదేశానికి దశ, దిశ, నిర్దేశం చూపిన దార్శనికుడు నెహ్రూయేనని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలోని ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించి, కార్తీక మాస వనమహోత్సవాన్ని నిర్వహించి, విద్యార్థులకు విందుభోజనం ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కక్షలు విడనాడాలి

**రూరల్ సీఐ నాగభూషణం**



రాజుపాళెం, మేజర్‌న్యూస్: పల్లెల్లో కక్షలు వీడనాడి ప్రజలు ప్రశాంతంగా జీవనం సాగించాలని ప్రొద్దుటూరు రూరల్ సీఐ నాగభూషణం సూచించారు శుక్రవారం రాత్రి అర్కటవేముల గ్రామంలో రాబోయే గ్రామపంచాయతి ఎన్నిక లపై అవగాహన కలిగించారు శాంతి భద్రతలను నెలకొల్పడంలో ప్రజల సహ కారం అవసరమని సీఐ తెలిపారు ఫ్యాక్షన్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు గ్రామ ప్రజలంతా ఐకమత్యంగా ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు ఈ సమావేశంలో రాజుపాళెం ఎస్ఐ వెంకటరమణ సి ఎస్ ఐ నాగ కీర్తన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# చెన్నూరు గ్రంథాలయంలో ఘనంగా బాలల దినోత్సవం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా చెన్నూరు శాఖ గ్రంథాలయంలో బాలల దినోత్సవాన్ని శాఖ గ్రంథాలయాధికారి ఎస్. నాగాంజలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యా అధికారి-2 సునీత హాజరయ్యారు.ఈ సందర్భంగా దేశ తొలి ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ సునీత మాట్లాడుతూ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి దేశ సేవలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా చదువు యొక్క ప్రాధాన్యత,జ్ఞాన సంపాదన, లక్ష్య సాధనపై విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయాధికారి ఎస్. నాగాంజలి, ప్రజా సేవకురాలు అరుణమ్మ, విద్యార్థులు, విద్యార్థినులు, పాఠకులు పాల్గొన్నారు.

# వై.వి.యూలో భవన నిర్మాణాలకు భూమి పూజ

**ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ భూమి పూజ**



**వైవియు, పెండ్లిమర్రి: మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయంలో వెయిటింగ్ హాల్ నిర్మాణాలకు ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు విశ్వవిద్యాలయానికి వచ్చిన సమయంలో వారు ఉండటానికి అన్ని వసతులతో కూడిన వెయిటింగ్ హాల్ నిర్మిస్తున్నామన్నారు. ఇవి పురుషులకు స్త్రీలకు వేరువేరుగా ఉంటాయన్నారు. ఈ నిర్మాణాలకు ప్రధాన మంత్రి ఉచ్చరత శిక్ష అభియాన్(పీఎం ఉష) నిధులను వెచ్చిస్తున్నామన్నారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తి అయ్యేలా పర్యవేక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం ఉష కోఆర్డినేటర్ డాక్టర్ టి చంద్రశేఖర్, వై వి యూ పి జి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, ప్రొద్దుటూరు వై.వి.యూ వైయస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయ చంద్రారెడ్డి, వై.వి.యూ. ఇంజనీర్ నాగేశ్వర్‌రెడ్డి, పి అర్ సెల్ డైరెక్టర్ డాక్టర్ పి సరిత, వార్డెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బూత్ స్థాయి అధికారులకు, సూపర్వైజర్ లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ

**రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్**



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేల్ నియోజకవర్గ పరిధిలోనిబూత్ స్థాయి అధికారులకు, సూపర్వైజర్ లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. బద్వేల్ రెవెన్యూ డివిజనల్ కార్యాలయం నందు శుక్రవారం భారత ప్రభుత్వ ఎన్నికల అధికారి, ఢిల్లీ వారు ఎస్ ఐ ఆర్ ప్రత్యేక ముమ్మర సవరణ 2026 విషయము పై అందరూ బూత్ స్థాయి అధికారులకు మరియు సూపర్వైజర్ లకు శిక్షణను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇవ్వడం జరిగినది . ఈ వీడియో కాన్ఫరెన్స్ నకు ఎన్నికల నమోదు అధికారి మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి, బద్వేలు మరియు బద్వేలు నియోజకవర్గంలోని పరిధిలోని తహశీల్దార్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** సి.కె.దిన్నె శాఖా గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని గుర్తుచేసుకుంటూ ఆయన చిత్రపటానికి మండల ఎంఈఓ సుబ్బరాయుడు, ఎంఈఓ రమాదేవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుబ్బరాయుడు, రమాదేవి నెహ్రూ జీవితం ఆయన సిద్ధాంతాలను స్మరించారు. పిల్లలపై అపారమైన ప్రేమ కలిగిన నెహ్రూ పుట్టినరోజునే దేశవ్యాప్తంగా బాలలదినోత్సవంగా జరుపుకుంటారని పేర్కొన్నారు. పిల్లలను గులాబీలతో పోల్చే నెహ్రూ ఎక్కడికి వెళ్లినా వారిని ఆప్యాయంగా పలకరించేవారన్నారు. 'చాచా నెహ్రూ'గా పిల్లల మధ్య విశేష గుర్తింపు పొందిన ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఇబ్రాహీం, పాఠకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విశ్వకర్మల అభివృద్ధికి కృషి : నరసింహాచారి



**చెన్నూరు మేజర్‌న్యూస్:** విశ్వకర్మల అభివృద్ధి,సంక్షేమం కోసం నిబద్ధతతో పని చేస్తానని కమలాపురం నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ కన్వీనర్ షరాబు నరసింహాచారి తెలిపారు. శుక్రవారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తానరసింహ రెడ్డి,కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని విశ్వకర్మ సమాజ అభ్యున్నతికి అంకితభావంతో సేవలందిస్తానని చెప్పారు. యువత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు,సామాజిక సేవా కార్యక్రమాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహ రెడ్డి,ఎమ్మెల్యే చైతన్య రెడ్డి ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాల దిశగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. విశ్వకర్మలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులకు చేరేలా చర్యలు కొనసాగిస్తానని నరసింహాచారి తెలిపారు.

## నూతన దుకాణాల సముదాయ ప్రారంభోత్సవంలో పుత్తా నరసింహారెడ్డి



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** మండలంలోని వెల్లటూరు చెన్నకేశవ స్వామి సన్నిధిలో దాతల సహాయ సహకారాలతో నూతన దుకాణ సముదాయాలను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమలాపురం శాసనసభ నియోజకవర్గ ఇన్చార్జ్ పుత్తా నర్సింహారెడ్డి శుక్రవారం ఉదయం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పెద్ద ఎత్తున నాయకులు స్వాగతం పలికారు.. ఆలయ ఈ.వో. మారుతి ప్రసాద్, పూజారులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ, ఆలయం ముంగిట ఈ దుకాణాల సముదాయం చూడముచ్చటగా ఉందని, భక్తాదుల సహాయంతో ఆలయ అభివృద్ధికి కష్టపడుతున్న యాజమాన్యాన్ని అభినందించాల్సిన విషయం అని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పుష్పగిరి ఆలయ కార్యనిర్వాహణాధికారి పోతు సురేష్ పాల్గొన్నారు. అలాగే స్థానిక పెట్రోల్ బంక్ యజమాని నాగమల్లారెడ్డి, రెడ్డి పల్లె శివారెడ్డి, పోతు సాంబ, పరమేష్, నాగభూషణ్ రెడ్డి, పిండెం చెన్నారెడ్డి, స్థానిక మిల్లు యజమాని నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## ఖాజీపేట గ్రంథాలయంలో బాలల దినోత్సవం

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేటశాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం బాలలదినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని గ్రంథాలయ అధికారి హరికృష్ణ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు .నెహ్రూ పిల్లలను ఎంతో ప్రేమించేవారని, ఆయన పుట్టినరోజును దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నారని హరికృష్ణ చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు మల్లారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, సాదక్, సుబ్బయ్య, అశ్వర్థ, పద్మ పాల్గొన్నారు. పుస్తక నిక్షిప్త కేంద్ర నిర్వాహకులు వెంకటరవి, శివశంకర్ పాల్గొన్నారు.



## 'క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్' శిక్షణ కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** "క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్" కార్యక్రమం లో భాగంగా యం. పి. డి. ఓ కుళ్లాయి బాబు ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామాలను పరిశుభ్రంగా, హరితంగా మార్చడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని శిక్షకులు తెలిపారు. గ్రామ స్థాయిలో చెత్త నిర్వహణ, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ వంటి అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## బీరం శ్రీధర్‌రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలం కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాలలో బాలల దినోత్సవం ఆనందంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని చిన్నారులు, ఉపాధ్యాయుల మధ్య వేడుకలు సందడిగా జరిగాయి.కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, గ్రూప్%-%1 అధికారి బీరం శ్రీకాంత్ రెడ్డి, చైర్‌పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ హాజరయ్యారు. ప్రార్థనా గీతంతో ప్రారంభమైన కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ప్రిన్సిపాల్ శ్వేతా బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ పిల్లల్లో క్రమశిక్షణ, నిజాయితీ, కృషి వంటి విలువలు పెంపొందాలని సూచించారు. సుబ్బారెడ్డి, సరస్వతమ్మ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పాఠశాల పనిచేస్తోందని చెప్పారు. పాఠ్యపుస్తకాలతో పాటు సృజనాత్మకత, క్రీడలు, మానవతా విలువల్లోనూ పిల్లలు రాణించాలని అభిప్రాయపడ్డారు.డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ విద్యార్థులను అభినందిస్తూ ప్రతి చిరునవ్వు పాఠశాలకు ప్రేరణ అని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి కృషితో ముందుకు సాగాలని, విద్యతో పాటు క్రీడలు, సృజనాత్మకతలో కూడా అవకాశాలు వినియోగించుకోవాలని సూచించారు.గ్రూప్%-%1 అధికారి శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. ఇతరులకు వెలుగు నిచ్చే వ్యక్తులుగా ఎదగాలని, ఏ రంగంలోనైనా రాణించే నైపుణ్యాలు అలవరచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు చిన్నారుల కోసం పాటలు, నృత్యాలు, నాటికలు ప్రదర్శించగా విద్యార్థులు ఆటలు, క్రీడల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల మొత్తం ఆనందమయ వాతావరణంతో కళకళలాడగా చివరగా మిఠాయిలు పంచి కార్యక్రమాన్ని ముగించారు.

## మధుమేహం నివారణపై అవగాహన

**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని ఆరోగ్య కేంద్రం నగరి గుట్ట పరిధిలోని రవీంద్రనాథ్ హైస్కూల్‌లో డిప్యూటీ హెచ్‌ఓ ప్రసన్న లత మాట్లాడుతూ పిల్లలను మరియు డయాబెటిక్ పేషెంట్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సంవత్సరం మధుమేహం ముప్పు అందరికీ ఉందని అన్నారు మధుమేహం వయస్సు సంబంధం లేదని మధు మేహం ముప్పు ఇప్పుడు అందరికీ వస్తుందని మధుమేహంలో రెండు రకాలు ఉన్నాయన్నారు 1)టైపు 1మరియు2. టైప్ 2 మనదేశంలో ఇలాంటి వ్యాధిగ్రస్తులు పెరగడానికి కారణం ఆహారపు అలవాట్ల లో మార్పు, ఒత్తిడి జీవన విధానం శారీరక శ్రమ లేకపోవడం వంటి అనేక కారణాలు కావచ్చు అని వారన్నారు. శారీరక శ్రమలేకపోవడం వంటివి కారణాలు కావచ్చునని తెలియజేశారు. వ్యాధిగ్రస్తులు తక్కువ ఆహారం...ఎక్కువ సార్లు తీసుకోవడం, ఫైబర్ ఫుడ్ వంటివి.. ఆకుకూరలు వంటివి ఎక్కువగా తీసుకోవడం, రోజువారి వ్యాయామం, ఫ్రీక్వెంట్ గా పరీక్షలు చేసుకోవడం., క్రమం తప్పకుండ మాత్రలు వేసుకోవడం వంటివి చేయడం వల్ల వ్యాధిని అదుపులో ఉంచవచ్చును అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ న్మ్స్ చిలకమ్మా, సునీత మరియు ఆశా కార్య కర్త లు రమీజ, రామాంజులమ్మ క్లాస్ టీచర్ భూలక్ష్మిదేవి పాల్గొన్నారు.




## స్లాబ్ నిర్మాణానికి సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి రూ.30 వేలు విరాళం



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణం వైయస్ జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల దారిలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న భవన నిర్మాణం లో భాగంగా సోమవారం నుండి మొదలు పెడుతున్న స్లాబ్ పనుల కొరకు న్యాయవాది కరుణాకర్ రెడ్డి 30 వేల రూపాయలు విరాళం మొత్తాన్ని శుక్రవారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుకు భవన నిర్మాణం ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నిర్వహిస్తున్న విద్య, వైద్య, పర్యావరణ కోవిడ్ ప్రకృతి విపత్తులలోను, ఉచిత కోచింగ్,నేత్రదానం లాంటి అన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రతిఒక్కరు చేయూత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పుట్టినరోజు, వివాహం లాంటి ఏ శుభ కార్యక్రమాలు గాని జ్ఞాపకార్థాలు, ఆత్మీయ కలయిక సమావేశాలు లాంటి సందర్భంగా అయినా విరాళాలు అందజేయవచ్చు అని కోరారు.ఈ భవన నిర్మాణం లో భాగంగా స్లాబ్ పనులకు చేయూత అందించిన సీనియర్ న్యాయవాది కరుణాకర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు చాంద్ బాషా, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గంగమ్మ దేవాలయం బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : చింతకొమ్మదిన్నెలోని గంగమ్మ దేవాలయం చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా సోమల మాధవరెడ్డి ప్రమాణస్వీకారం చేయగా, ధర్మకర్తల మండలి సభ్యులుగా గుర్రాల రామకృష్ణ, గజ్జల మహేశ్వరి, కొడతల ఈశ్వరమ్మ, హోసనపురం సరస్వతి, బుక్కె కాంతమ్మ, చెన్నంశెట్టి శ్రీనివాసులు, కమ్మ సుబ్బారాయుడు, పాలగిరి చెంద్రాయుడు, పాణ్యం సుబ్రమణ్యం, డి. గంగయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకలో మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, నాగిరెడ్డి పల్లె సొసైటీ చైర్మన్ గంధం మోహన్ బాబు మండలంలోని నాయకులు, కార్యకర్తలు,జనసేన, బీ.జే.పి. నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన చైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పెన్షనర్ల సమస్యలపై 17న నిరసన



పులివెందుల మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో ఉన్న పెన్షనర్లు అందరికీ కనీస పెన్షన్ 9000, అదనంగా డీఏ, పెన్షనర్ల కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని కోరుతూ ఈనెల 17వ తేదీ ఉదయం 10 గంటలకు పులివెందుల ఆర్డీఓ ఆఫీస్ వద్ద జరిగే నిరసనను జయప్రదం చేయాలని ఏపీ పెన్షనర్స్, మరియు రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి తెలియజేశారు. శుక్రవారం పులివెందుల పట్టణంలోని గఫూర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పెన్షనర్ల అందరికీ హైయర్ పెన్షన్ ఇవ్వాలని గత 10 సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడం లేదన్నారు.దేశంలోని 80 లక్షల మంది పెన్షనర్లు 1000 రూపాయలు పెన్షన్ తో ఎలా జీవనం కొనసాగిస్తారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ఏపీ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కడప జిల్లా ఉపాధ్యక్షులు పాపిరెడ్డి, నాయకులు గఫూర్ పాల్గొన్నారు.

## పులివెందులలో చెలరేగిపోతున్న కేబుల్ వైర్ల దొంగలు



పులివెందుల మేజర్ న్యూస్: గత కొంతకాలంగా లింగాల మండలంలో రైతన్నలను వేధిస్తున్న కేబుల్ వైర్ల దొంగలు లింగాల మండలం నుంచి పులివెందుల మండలానికి మళ్ళినట్లు ఉన్నారు. పులివెందుల పట్టణంలోని కె.వెలంవారిపల్లె రింగ్ రోడ్డుకు ఆనుకొని ఉన్న ఎం బాదుల్లాకు సంబంధించిన అరటి తోటలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బోర్ మోటారుకు ఉన్న కేబుల్ వైర్ ను కత్తిరించుకుని వెళ్లారు. ఈ వార్త పులివెందుల మండలంలోని దావణాల విస్తరించి రైతన్నలు భయాందోళనలో ఉన్నారు. కేబుల్ వైర్ ల రేట్లు భారీగా పెరగడంతో కొనుగోలు చేయడం సంగతి అటు ఉంచితే కేబుల్ వైర్లు కత్తిరిస్తే మళ్లీ ఆ కేబుల్ వైర్ ను సరి చేయడానికి బోరు జీపు రావాల్సిందే కేబుల్ పోయిన తీసుకువచ్చి సరి చేయవచ్చు కానీ ఆరోజు అంతా నీరు అందక అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పులివెందుల మండలంలో కేబుల్ వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకొని రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికే లింగాల మండలంలో అనేకమంది రైతులకు సంబంధించిన కేబుల్ వైర్లను దొంగలు తీసుకువెళ్లి రైతులను అనేక ఇబ్బందులకు గురి చేశారు. ఇది ఇలా ఉంటే పులివెందుల మండలంలోనూ ఈ దొంగతనాలు మొదలయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే పులివెందుల మండలంలోని అక్కడక్కడ కొంతమంది రైతులకు సంబంధించిన కేబుల్ వైర్లను దొంగతనాలు చేసినప్పటికీ కొంతమంది రైతులు ఇది బైటికి చెప్పుకోలేదు.

## పచ్చదనం - పరిశుభ్రత లక్ష్య సాధనపై శిక్షణ



చెన్నూరు మేజర్‌న్యూస్ : సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో భాగంగా పరిశుభ్రత,పచ్చదనం కలిగిన గ్రామపంచాయతీ అనే అంశం పై చెన్నూరు మండల పరిషత్ సభా భవనంలో మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన విఓలకు,అధ్యక్షులు,ఉపాధ్యక్షులు తోపాటు ప్రతి పంచాయతీ నుంచి ఇద్దరు స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ తరగతుల్లో సీనియర్ ఫాకల్టీగా డిప్యూటీ ఎంపిడిఓ గురువేశ్వర రావు సుస్థిర అభివృద్ధికి గ్రామాల్లో పరిశుభ్రత,చెత్త నిర్వహణ,పచ్చదనం పెంపు,నీటి వనరుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల పై వివరంగా అవగాహన కల్పించారు.అనంతరం ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ పరిశుభ్రత,పచ్చదనం లక్ష్య సాధనకు చేపట్టాల్సిన విషయాలు గురించి వివరించారు.గ్రామాలు పచ్చదనం,పరిశుభ్రతతో పాటు అభివృద్ధి అవ్వాలంటే మహిళాలు, ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,వెలుగు ఏపీఎం వెంకటేష్,డిప్యూటీ ఎంపిడిఓగురువేశ్వర రావు,వెలుగు సీసీలు,స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం




తొండూరు మేజర్‌న్యూస్ : బాల్య వివాహాల నివారణ అవగాహనా ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని సైకాలజిస్ట్ సునీత, పులివెందుల ప్రాజెక్ట్ సీడీపీఓ మేడం శోభారాణి తెలిపారు, తొండూరు మండలం పరిధిలోని సంతకొవ్వూరు గ్రామంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని జడ్పీహైస్కూల్ నందు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఐసీడీసీ సూపర్‌వైజర్ హేమలత, స్కూల్ ఉపాధ్యాయులు, PHC, ANMs, Awws, Awhs, RBI విడ్స్ కౌన్సిలర్ జ్యోతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధే సహకార సంఘ వ్యవస్థ లక్ష్యం



చెన్నూరు మేజర్‌న్యూస్: రైతుల అభివృద్ధే సహకార వ్యవస్థ ప్రధాన లక్ష్యమని చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025ను పురస్కరించుకొని 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు చెన్నూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో "సహకార శక్తి-అభివృద్ధి దిశగా"అనే అంశంతో ప్రారంభించారు. సహకార వారోత్సవాలు నవంబర్ 14 నుంచి 20 వరకు ఆరు రోజులపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రైతు పక్షపాతి,రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహ రెడ్డి,కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి సూచనల మేరకు రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేయడం పై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. చెన్నూరు మండలంలోని ప్రతి రైతు సొసైటీ బ్యాంకులో అందుబాటులో ఉన్న దీర్ఘకాలిక రుణాలు,రైతు రుణాలు తక్కువ వడ్డీతో పొందవచ్చని స్పష్టం చేశారు. అదనంగా త్వరలోనే చెన్నూరు మండల రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి,మాజీ రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీ లక్ష్మి,సీతవో గంగిరెడ్డి,మైనార్టీ నాయకుడు షబ్బీర్ హుస్సేన్,అల్లాడు రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ చిత్తా ప్రభావతి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ, మన భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని ఆయనలో ఉన్న ఉద్యమ స్ఫూర్తి నాయకత్వ లక్షణాలు ప్రతి విద్యార్థుల్లో ఉండాలని, చిన్నారి బాలలంటే అంటే ఆయనకు ఎంతో ఇష్టమని, అందుకే అందరూ ఆయనను చాచా నెహ్రూ అనేవారని విద్యార్థులకు తెలియపరిచారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ చిత్త, ప్రభావతి మాట్లాడుతూ, నేటి సమాజంలో విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని, అందుకు కావలసిన నైతిక విలువలతో కూడిన జ్ఞానాన్ని సంపాదించుకోవాలని,నేటి బాలలే రేపటి పౌరులు అని అన్నారు. అనంతరం వివిధ ఆటల పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈనాటి కార్యక్రమం సాంస్కృతి కార్యక్రమాలతో అందరినీ ఆనందింప చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దువ్వూరు అంగన్వాడీ కేంద్రం-4లో బాలల దినోత్సవం

దువ్వూరు,మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరులోని అంగన్వాడి కేంద్రం 4లో శుక్రవారం బాలలదినోత్సవంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఐసిడిఎస్ దువ్వూరు సెక్టార్ సూపర్వైజర్ వరలక్ష్మి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా సూపర్వైజర్ వరలక్ష్మి మాట్లాడుతూ నెహ్రూ పిల్లలను ఎంతో ప్రేమించేవారని, అందుకే ఆయన పుట్టినరోజును దేశవ్యాప్తంగా బాలలదినోత్సవంగా జరుపుకుంటున్నారని వరలక్ష్మి చెప్పారు. నేటి బాలలే రేపటి మన భారతదేశ భవిష్యత్తు అని జవహర్లాల్ నెహ్రూ చెప్పేవారిని ఆమె గుర్తు చేశారు. పిల్లల కోసం ఏదైనా చేయాలని కనిపిస్తూ ఉండేవారు అన్నారు. ప్రత్యేకంగా పిల్లల కోసమే చిల్డ్రన్ ఫిలిం సొసైటీను ప్రారంభించారన్నారు. చిన్నారులు స్వాతంత్ర సమరయోధులు, దేశ నాయకుల వేషాధరణలో బాగా ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అయేషా, రూహానోబీ, కవిత, లీలా, సుభద్రమ్మ, అంగన్వాడీ ఆయాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



## స్కై ల్యాండ్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం





చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్: చింతకొమ్మదిన్నె మండలం సీఎంఆర్‌పల్లెలోని స్కై ల్యాండ్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. బాలలదినోత్సవం సందర్భంగా క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చిన్నారులను అలరించాయి. ప్రతి సంవత్సరం నవంబర్ 14ను భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శివ మాట్లాడుతూ పిల్లలపై నెహ్రూ గారికి ఉన్న అపారమైన ప్రేమను స్మరించుకుంటూ విద్యార్థులు ఉత్తమ విద్య, మంచి లక్ష్యాలు, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ప్రతిజ్ఞ చేశారు."పిల్లలే దేశ భవిష్యత్తు" అనే నెహ్రూ గారి ఉద్బోధనను గుర్తుచేసుకుంటూ విద్యార్థులను శ్రద్ధగా చదవాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నరసింహులు, ప్రిన్సిపల్ శివకుమార్, ఇన్‌ఛార్జి రాజా, ఉపాధ్యాయులు వాహీద్, పి.వరలక్ష్మి, వై.వెంకటలక్ష్మి, కీర్తన, గౌస్‌బాషా, నూర్జహాన్, ఏ.వరలక్ష్మి, వి.శివ మురళి, ఎన్.వెంకటరమణ, ఎం.వరలక్ష్మి, డి.శ్రీకాంత్, కే.ప్రవళిక, యం.వి.దుర్గాదేవి, కే.లక్ష్మీదేవి, విశ్వనాథ్, రాము పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపల్లెలో సహకార వారోత్సవాలు ప్రారంభం



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా నాగిరెడ్డిపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 14 నుండి 20 వరకు సహకార వారోత్సవాలను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా 14-11-2025 తేది శుక్రవారం సంఘ ఆవరణంలో సంఘ చైర్‌పర్సన్ గంధం మోహన్ బాబు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం సంఘాల అభివృద్ధి కోసం కంప్యూటరీకరణ చేపట్టినట్టు అలాగే కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా రైతులకు సేవలను అందిస్తున్నట్టు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సంఘ అభివృద్ధి దిశగా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ బి.వి. సుబ్రహ్మణ్యం సభ్యులతో సహకార ప్రతిజ్ఞ చేయించారు. సంఘ సీఈఓ పి. రవిశంకర్ రెడ్డి, సిబ్బంది, అలాగే రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిశుభ్రతే ఆరోగ్యానికి సోపానం

వేంపల్లె మేజర్‌న్యూస్: పరిశుభ్రతే ఆరోగ్యానికి సోపానం అని వేంపల్లె మండల అభివృద్ధి అధికారిణి కుళాయమ్మ అన్నారు. శుక్రవారం ఎంపిడిఓ సభాభవనంలో స్వయం సహాయక సభ్యులకు పచ్చదనం, పరిశుభ్రతపై సమగ్ర శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు మొక్కలు కాపాడం, పచ్చదనాన్ని పెంపొదించుకోవడం, వ్యక్తిగత శుభ్రత తదితర అంశాలపై చర్చించారు. పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వివరించారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా పారిశుధ్య పనులు చేస్తున్నప్పటికీ, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం శోచనీయం అని, అందుకు స్వయం సహాయక సభ్యులకు అవగాహన కల్పించి, వీరిని ఆ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు స్థానిక పంచాయతీ ఇఓ నాగభూషణం రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ రామ్మోహన్ రెడ్డి, ఏపిఎం వెంకటేశ్వర రావు, పిఆర్ ఏఇ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## జేఎన్టీయూలో నెహ్రూ జయంతి వేడుకలు



పులివెందుల మేజర్‌న్యూస్ : భారతదేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను బాలల దినోత్సవంగా ప్రతి సంవత్సరము జరుపుకుంటారు. ఈ సంవత్సరం బాలల దినోత్సవ నేపథ్యము అయిన "నా బాల్యం నా హక్కు" అనే విషయం గురించి అవగాహన చేశారు. ఈ సందర్భంగా స్థానిక జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ ,వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ, ఈసీఈ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.తాజ్ మహబూబ్ , మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. సూర్యనారాయణ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్జే. సరిత, సూపరింటెండెంట్ పెద్దిరాజు, సూపరింటెండెంట్ మురళీకృష్ణ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్ధార్థ పాఠశాలలో "చాచా" జన్మదిన వేడుకలు



చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : చింతకొమ్మదిన్నె మండలం సి.యం.ఆర్.పల్లి సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరిచి ఆకట్టుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమేష్ మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా జరుపుకునే గొప్ప రోజు అని పేర్కొన్నారు. పిల్లలను ఎంతో ప్రేమించిన నెహ్రూ గారిని చిన్నారులు "చాచా" అని ప్రేమగా పిలిచేవారని చెప్పారు. చిన్నారులతో గడపడానికి ఆయన ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చేవారని, కలుషితం లేని వారి మనసులు, ఆలోచనలు నెహ్రూ గారికి ఎంతో ఇష్టమయ్యేవని తెలిపారు. అలాగే ఆయన తన పుట్టినరోజును కూడా పిల్లలతో కలిసి ఆనందంగా జరుపుకునేవారని రమేష్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పచ్చదనం, పరిశుభ్రత తోనే సుస్థిరాభివృద్ధి

### ఎంపీడీవో సుబ్బారెడ్డి



దువ్వూరు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో పచ్చదనం ,పరిశుభ్రతతోనే స్థిర అభివృద్ధి కలుగుతుందని ఎంపీడీవో సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్త్రీశక్తి భవనంలో మండలంలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు మరియు వి ఏ ఓస్ లకు ఎంపీడీవో ఆధ్వర్యంలో దీమ్ 5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ అనే అంశంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ సుస్థిరత అభివృద్ధికి మంచి ఆదాయ వనరులకు గ్రామపంచాయతీలు కీలకమన్నారు. సొంత ఆలోచనలతో స్థానికంగా ఆదాయ వనరులను సమకూర్చుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం ప్రతి మండలంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా, హరితంద్రంగా మార్చడంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదిని ఆయన అన్నారు. గ్రామస్థాయిలో చెత్త నిర్వహణ, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ వంటి అంశాలపై సభ్యులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమం లో వెలుగు ఏపిఎం వేణు గోపాల్ రెడ్డి, స్త్రీనిధి మేనేజర్ బి.గూగుడు, వెలుగు సిసిలు, విఓఏలు పాల్గొన్నారు.

## కవలకుంట్లలో 'బేటీ పడావో బేటి బచావో' కార్యక్రమం



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని కవలకుంట్ల ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బేటి పడావో బేటి బచావో బాలికే భవిష్యత్తు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటిసి ముత్యాల ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు సీఎం భాష, చెన్ను రాజశేఖర్ మరియు సర్పంచ్ లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆడపిల్లల విద్యను ప్రోత్సహించాలని వారి మనుగడకు రక్షణను నిర్ధారించడం మరియు సమాజంలో లింగ వివక్షను రూపుమాపాలన్నదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. మైనర్ బాలికలకు పెళ్లి చేయడం అలాగే పెళ్లికి ప్రోత్సహించడం కూడా చట్టరీత్యా నేరమన్నారు. అనంతరము ఈ అంశంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శివకుమార్, ఐసిడిఎస్ సిడిపిఓ మహబూబ్ బి, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, కార్యకర్తలు, పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: స్థానిక శ్లోకా పాఠశాల, నారాయణ విద్యా సంస్థల్లో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి పాల్గొన్నారు. భారతరత్న, తొలిప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నెహ్రూ కి బాలలంటే ఎంతో ఇష్టమని, ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఆయన గొప్ప దేశభక్తుడని, నవభారత నిర్మాతని, ఆగర్భ శ్రీమంతుడైన దేశ స్వాతంత్ర్యం కోసం దుర్భర జైలు జీవితాన్ని గడిపారన్నారు. నెహ్రూ ప్రధాని అయ్యేనాటికీ దేశ పరిస్థితి చాలా క్లిష్టమైన స్థితిలో ఉండేదన్నారు. ఆహార ధాన్యాల కొరత, ఆకలి చావులు సంభవించేవి అన్నారు. గుండుసూది కూడా ఉత్పత్తి చేసుకోలేని పరిస్థితుల్లో దేశం ఉండేదన్నారు. ప్రణాళిక బద్ధంగా దేశాన్ని అన్ని రంగాల్లో నెహ్రూ ముందుకు నడిపించారన్నారు. సార్వత్రిక ఓటు హక్కు, మహిళలకు ఓటు హక్కు కల్పించారన్నారు. పండిట్ నెహ్రూ కారణజన్ముడు, యుగపురుషుడని కొనియాడారు. కార్యక్రమంలో ఎంఇఓ వెంకట్రామిరెడ్డి, కరెస్పాండెంట్ లు నవనీశ్వర్ రెడ్డి, నారాయణ రెడ్డి, విశ్రాంత ఎంఇఓ వీరారెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జీ ధృవకుమార్‌రెడ్డి, నాయకులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్

### కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్ అని స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి అభిప్రాయపడ్డారు. బాలలదినోత్సవం సందర్భంగా ఆ పాఠశాల ఆవరణంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. విధ్యార్థుల ప్రసంగాలు, నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. అలాగే కరెస్పాండెంట్ మాట్లాడుతూ భారతరత్న, దేశ తొలి ప్రధాని నెహ్రూ కీ పిల్లలంటే ఇష్టమన్నారు. చిన్నారుల పట్ల నెహ్రూ చూపించిన ప్రేమను గుర్తు చేసుకున్నారు. పిల్లలు దేశ భవిష్యత్ అని, వీరికి విలువలు, క్రమశిక్షణ, జ్ఞానాన్ని సమానంగా పెంపొదించడం అత్యంత ముఖ్యమన్నారు. వివిధ ప్రతిభలు వెలికితీసేందుకు ఇలాంటి వేడుకలు కీలకమన్నారు. అలాగే విధ్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. విధ్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
శనివారం 15 నవంబర్ 2025

# అనారోగ్యానికి దూరంగా ఉందాం

## తొట్టిగారిపల్లె వైద్యుడు డాక్టర్ రాజేష్ కుమార్




బద్వేల్ మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరుఅనారోగ్యానికి దూరంగా ఉందాం ఆరోగ్యకరంగా జీవిద్దాంమని తొట్టిగారిపల్లె డాక్టర్ రాజేష్ కుమార్ తెలిపారు. బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తొట్టిగారిపల్లి మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం నందు ప్రపంచ షుగర్ దినోత్సవం సందర్భముగా ర్యాలీలు సమావేశాలు జరపడమైనది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ జి. రాజేష్ కుమార్ డాక్టర్ జై.వినయ్ కుమార్ మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొని,ఈరోజు మన జీవనశైలిలో జీవన విధానంలో చాలా మార్పులు వచ్చాయి అని ఆహార అలవాటులో మార్పులు వ్యాయామం లేకపోవడం,ఒత్తిడి, చెడు అలవాట్లు రక్తపోటు మధుమేహనము గుండె జబ్బులు కాలేయము,మూత్రపిండాలు ఊపిరితిత్తులు మెదడు సమస్యలు మరియు క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారమవుతున్నాయని మన ఆరోగ్యం మైన అలవాట్లు అవలంబిస్తే ఈ వ్యాధులనుండి దూరముగా ఉండవచ్చునని పేర్కొనడమైనది,కాబట్టి ప్రతి వ్యక్తి ఆరోగ్యాన్ని కాపాడంలో ఆహారము చాలా ముఖ్యమైనదని నేటి కాలంలో తినే అలవాటు ఆరోగ్యానికి హానికరమయ్యాయి అని అందులో ముఖ్యంగా కల్తిత,నిలువ చేసిన మరియు ఫాస్ట్ ఫుడ్ పదార్థాలు అధిక మాంసము చెక్కర చల్లని పానీయాలు తీసుకోవటం వలన అసంక్రమణ వ్యాధులను పనికి అవకాశం ఉన్నది కావున ప్రతి ఒక్కరూ వ్యక్తిగత అలవాట్లు వ్యాయామం ధ్యానము మరియు యోగా ఆరోగ్య కార్యక్రమంలో 18 సంవత్సరాల పైబడిన వయసు వారందరికీ కూడా ఆరోగ్య పరీక్షలు చేపించుకొని షుగరు బీపీ క్యాన్సరు మొదలగు అసంక్రమణ వ్యాధులను నివారణకు తోడ్పడుతారని పేర్కొనడమైనది.ఈ కార్యక్రమం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.

# వన్‌టౌన్ సిఐగా చిన్న పెద్దయ్య



కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : కడప వన్‌టౌన్ పోలీసుస్టేషన్ సిఐగా చిన్న పెద్దయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు సిఐగా పనిచేస్తున్న రామకృష్ణను విఆర్ కు బదిలీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో సిఐ మాట్లాడుతూ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంచుతామని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై దృష్టి పెడతామని, ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తామని, శాంతిని నెలకొల్పడంలో తమ వంతు కృషి చేస్తారని పేర్కొన్నారు.

# అనాథాశ్రమాన్ని సందర్శించిన బద్వేల్ బీజేపీ కోకన్వీనర్ పల్లంశెట్టి పందరి




కాశినాయన మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలోని ఓబులాపురం వద్ద ఉన్న అనాథ వితంతు వికలాంగులకు బద్వేల్ భారతీయ జనతా పార్టీ కో కన్వీనర్ పల్లంశెట్టి. పందరి ద్వితీయ కుమార్తె పల్లంశెట్టి లక్ష్మీ దీపిక మొదటి వర్ధంతి సందర్భంగా ఓబులాపురం ఏటి ఒడ్డున ఉన్న స్వామి వివేకానంద సేవాశ్రమం నందు అనాథలకు అల్పాహారము వడ్డించి వారి ఆకలిని తీర్చారు. అనంతరం నిరంతరం అక్కడే సేవలందిస్తున్న పాపి జెన్నీ. రామకృష్ణారెడ్డి దంపతులనుసన్మానించిరు. అనంతరం ఆశ్రమంలో పని చేస్తున్న మహిళలకు వస్త్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు, శీను, సిద్ధారెడ్డి, బ్రహ్మయ్య, రాజా, తదితరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు




కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాను సారంగా, గౌరవ డాక్టర్ సి.యామిని, చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కడప జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారి సూచనల మేరకు వైయస్సార్ కడప జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ గారు ప్రభుత్వ బాలుర వసతి గృహం నందు "బాలల దినోత్సవం" సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము, నేటి బాలలే రేపటి పౌరులు, విద్య హక్కు, నైతిక విలువలు, రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, జాతీయ జెండా, జాతీయ గీతం, రాజ్యాంగ సంస్థల పట్ల గౌరవం మొదలగు అంశాల పట్ల అవగాహన కలిగించారు, జువెనైల్ జస్టిస్ ఆక్ట్, లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987, పోక్సో చట్టం గురించి వివరించారు, లీగల్ సర్వీసెస్ టోల్ ఫ్రీ నెంబర్ 15100 పైన అవగాహన కలిగించారు. బాలల దినోత్సవం 2025 థీమ్: "ప్రతి బిడ్డకు, ప్రతి హక్కు". అనంతరం బాలలు నృత్యాలు చేయడం జరిగినది జడ్జి గారు మరియు అధికారులు తిలకించడం జరిగినది. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలతో కేక్ కట్ చేసి స్వీట్స్ ను పంచిపెట్టడం జరిగింది. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. అనంతరము ప్రభుత్వ బాలుర వసతి గృహము వంటగదిని, టాయిలెట్లను, మౌలిక వసతులను పరిశీలించడం జరిగినది, పిల్లలకు అందుతున్న భోజన సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు, పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సుభాష్ యాదవ్, చైర్ పర్సన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కడప సాంబశివరావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సౌజన్య, ప్రభుత్వ బాలుర గృహం సూపరింటెండెంట్ పి వీరయ్య, వైద్యాధికారి, పారా లీగల్ వాలంటరీలు, ఎన్జీవోలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్య, ఆరోగ్యం,రక్షణ ప్రతి బాలుడి హక్కు : జూనియర్ సివిల్ జడ్జి ఖాజా మొయినుద్దీన్

ఖాజీపేట మేజర్‌న్యూస్ : బాలల దినోత్సవం సందర్భంగా పిల్లల్లో హక్కులపై అవగాహన పెంచేందుకు ఖాజీపేట మండలంలోని ఏపీ మోడల్ స్కూల్లో శుక్రవారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి ఖాజా మొయినుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.జడ్జి మొయినుద్దీన్ మాట్లాడుతూ,పిల్లలు దేశ భవిష్యత్తు బాల్యంలో పొందే విద్య, విలువలు, అవగాహన రేపటి వారి జీవితాన్ని తీర్చిదిద్దుతాయి. ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ, రక్షణ, వ్యక్తిత్వాభివృద్ధి వంటి హక్కులు రాజ్యాంగం కల్పించింది. ఈ హక్కుల గురించి పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలి. హక్కులతో పాటు బాధ్యతలు కూడా అలవర్చుకోవాలి" అన్నారు.పిల్లలు చట్టపరమైన అంశాలను చిన్న వయస్సులోనే అర్థం చేసుకుంటే భవిష్యత్తులో నేరాల నుండి దూరంగా సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని ఆయన పేర్కొన్నారు. విద్యతో పాటు నీతి, నిజాయితీ, క్రమశిక్షణ జీవితంలో ఎంత ముఖ్యమో విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు, సిఐ వంశీధర్ పాఠశాల ప్రిన్సిపల్ విజయనరసింహ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు తొలగించాలి



దువ్వూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని గోరిస్వామి దర్గా నుంచి రామ్ సాయి నగర్ – నీలాపురం, రామ్ సాయి నగర్ నుంచి మాడిండ్లపల్లె , చిన్న బాకరాపురం గ్రామం వరకు, నీలాపురం నుంచి దాసరి పల్లె గ్రామం వరకు, నీలాపురం నుంచి బాలాయపల్లె వరకు, బాలాయపల్లి నుంచి మదిరేపల్లె వరకు, గుడిపాడు నుంచి చిన్నసింగపల్లె గ్రామం వరకు, రామాపురం నుంచి చల్లబసాయపల్లె గ్రామం వరకు, ఇలా గ్రామీణ ప్రాంతాలలో ఒక ఊరు నుంచి మరొక ఊరికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి అల్లుకుపోయాయి. నిత్యం ఈ ప్రధాన రహదారిలో ప్రజలు వాహనాలలో ప్రయాణిస్తుంటారు. రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి వాహనాలు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ ఎదురుగా ఏ వాహనం కనపడకుండా ఉండటంతో ప్రమాదాలకు గురవుతున్నారు. అల్లుకుపోయిన కంపచెట్లు ,పిచ్చి మొక్కలు కారణమవుతున్నాయి. ఇంకా మలుపుల వద్ద ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మరోవైపు వాహనాలు ప్రయాణించేందుకు వీలులేనందున ప్రజలందరూ నిత్యం ఇదే రహదారి మీదనే ప్రయాణిస్తున్నారు. తారు రోడ్డు పైకి ఇరువైపులా ఉన్న కంపచెట్లు, అలాగే వివిధ రకాల చెట్లు రోడ్లపైకి అల్లుకపోడంతో ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయని వాహనదారులు భయపడుతు వాహనాలు నడిపేవారు తెలియచేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించాలని కోరుతున్నారు.

# గ్రంథాలయాలు.. విజ్ఞాన భాండాగారాలు

## గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి తోటరామమోహన్

మైదుకూరు మేజర్‌న్యూస్ : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని రచయిత, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి తోటరామమోహన్ అన్నారు. మైదుకూరులోని ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో శుక్రవారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకుడు మనోహర్ రావు, పాఠకులు, విద్యార్థులు భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం తోట రామమోహన్ మాట్లాడుతూ చిన్న పిల్లలు అంటే ఎంతో ఇష్టపడే నెహ్రూ జన్మదినం రోజునే బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. అదేరోజు గ్రంథాలయ వారోత్సవాలు కూడా ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. చిన్న పిల్లలు బాల్యం నుంచే గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. దీనివల్ల విజ్ఞానం పెరగడంతో పాటు క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 20 వరకు జరుగుతాయని గ్రంథాలయ నిర్వాహకుడు మనోహర్ రావు పేర్కొన్నారు. అనంతరం హైస్కూల్ విద్యార్థులకు మిఠాయిలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మ సేవా సమితి అధ్యక్షుడు శివశంకర్, గ్రంథాల అభివృద్ధి కమిటీ సభ్యుడు చెన్నారెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు పొలిమేర ఓబన్న, రామకృష్ణ, రాజు, లక్ష్మయ్య, సుబ్బారెడ్డి, హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## మైదుకూరులో భారతీయ జనతా పార్టీ నేతల గెలుపు సంబరాలు



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** బీహార్ రాష్ట్ర ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కూటమి అత్యధిక మెజారిటీ సాధించటంతో ఆ పార్టీ నేత భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాచునూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో మైదుకూరులోని రాయల్ కూడలి నందు శుక్రవారం సాయంత్రం బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రధాని మోడీ భారతదేశంను ప్రపంచంలోనే అతి శక్తివంతమైన దేశంగా నిలిపారన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు బీపి. ప్రతాపరెడ్డి, బిజెపి మైదుకూరు మండల మాజీ అధ్యక్షులు రామకృష్ణ, చాపాడు బిజెపి మండల అధ్యక్షులు లింగందిన్నె చిన్న గోపాల్‌రెడ్డి, రాజమోహన్ రెడ్డి, అన్నపురెడ్డి శేఖర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి తదితరు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబరాన్నిఅంటిన బాలల దినోత్సవం



రాజుపాళెం, మేజర్‌న్యూస్: జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా కొర్రపాడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఈ వేడు కలను ఘనంగా నిర్వహించారు చిన్నారులు భారతమాత మొట్టమొదటి భారత దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వేషధారణతో చిన్నారులు సందడి చేశారు ఈ వేడుకల్లో ప్రొద్దుటూరు రూరల్ ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ్ కుమారి గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి ప్రధానోపాధ్యాయులు మణి ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు అనంతరం చిన్నారులకు బహుమతులను ప్రధానం చేశారు అప్పటి దేశ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజునే బాలల దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగరత్నమ్మ విజయేశ్వరి అంగన్ వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష దీపోత్సవ కార్యక్రమం..!

### ఆర్యవైశ్య వర్తక సంఘం మహిళా మండలి ఆధ్వర్యంలో



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు కార్తీక మాసం పురస్కరించుకొని అమ్మవారికి ఎంతో ప్రీతికరమైనశుక్రవారం రోజున ఆర్యవైశ్య వర్తక సంఘం మరియు ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో స్థానిక అమ్మవారిశాల యందు శుక్రవారం లక్ష దీపోత్సవ కార్యక్రమం సందర్భంగా విద్యుత్ దీపాల అలంకరణలఏర్పాటు చేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ముందు భాగములు 50అడుగుల తోవివిధ రకాల పుష్పాల అలంకరణతో శివలింగాన్ని ఏర్పాటు చేసి అత్యంత సుందరీకరణగా దీపాలను అలంకరించి మధ్య భాగములో లక్ష వత్తులతో దిలీపాలను అలంకరించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య వర్గ సంఘం సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య దంపతులు అమ్మవారి సన్నిధిలో వారి నామ గోత్రాలతోప్రత్యేక పూజ కార్యక్రమాలు వేద పండితులు నిర్వహించారు అనంతరం. లక్ష దీపోత్స వాలు వెలిగించేందుకుఆర్యవైశ్య వర్తక సంఘం మహిళా మండలి సతి సమేతంగా దీపాలు వెలిగించి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు తీర్థప్రసాదాలు ఆర్యవైశ్య వర్తక సంఘం మహిళా మండలి వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంగం సభ్యులు మహిళా మండలి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన వికాసానికి గ్రంథాలయమే వేదిక

### జిల్లా సమాచార శాఖ అధికారిని బి.పద్మజ



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** గ్రంథాలయాలు కేవలం పుస్తకాలను భద్రపరిచే భాండాగారాలు కావని, అవి విజ్ఞాన వికాసానికి వేదికలని జిల్లా సమాచార శాఖ అధికారిని బి.పద్మజ అభివర్ణించారు. శుక్రవారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జిల్లా సమాచార శాఖ అధికారిని పద్మజ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణములో జాతీయ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు.అనంతరం భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా సమాచార శాఖ అధికారిని పద్మజ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అందుబాటులో ఉన్నప్పటికీ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే శక్తి ఒక్క పుస్తక పఠనానికి మాత్రమే ఉందన్నారు. సెల్‌ఫోన్లు, టీవీల్లో ఎన్నోరకాల వైవిధ్య భరితమైన సమాచారం అందుబాటులోకి వస్తున్నా, గ్రంథాలయాలు, పుస్తక పఠనం ద్వారా లభించే విజ్ఞానం ఎన్నటికీ మరిచిపోలేనిదన్నారు. ప్రతీ విద్యార్థి విధిగా కొంత సమయాన్ని గ్రంథాలయంలో గడపాలని సూచించారు. మాతృభాషను ప్రేమించాలని పిల్లలకు సూచించారు. మాతృ భాష పై పట్టు సాధిస్తే ఇతర భాషలు సులభంగా అర్థమవుతాయన్నారు. జిల్లా గ్రంథాలయంలో ఆధ్యాత్మిక, చారిత్రక, పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలతో పాటు వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేసి, ఉన్నత వ్యక్తిత్వాన్ని రూపుదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. సాయంత్రం 3. 00 గంటలకు పాఠశాల విద్యార్థిని విద్యార్దులకు ఫాన్సీ డ్రెస్ మరియు పాటల పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా షమీరు బాష, సి. మంజులవాణి గంగాధర్ వ్యవహ రించారుఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎలిశెట్టి పవన్ కుమార్, ఏంఈఓ రఫిక్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ పి.రాజకుమార్, గ్రంథాలయ అదికారులు జి. రాజకు మార్, సురేష్, నవాబ్ జాన్, జేమ్స్, సుబ్బమ్మ, రామప్రతాప్, శేఖర్, వెంకటరమణ, గౌస్, ఇబ్రాం సాహెబ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభ మెరిసేలా - బాలల దినోత్సవ వేడుకలు

### శ్రీ నారాయణ నాణ్యమైన విద్యాపై అభినందనీయం – చదువుతోనే విద్యార్థులు గొప్ప పౌరులు

### డిప్యూటీ డీఈఓ రాజగోపాల్ రెడ్డి





**కమలాపురం మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పాఠశాల కరస్పాండెంట్ కుంచం అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ముఖ్య అతిథిగా హాజరైన కడప డిప్యూటీ డీఈఓ జి. రాజగోపాల్ రెడ్డి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, కార్యక్రమంలో విద్యార్థులు ఇచ్చిన ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలు, మోడ్రన్ రామాయణం ప్రేక్షకులను అలరించాయి, చిన్నారుల కళాత్మక ప్రతిభ వేదికపై వెలుగు చూసి అందరినీ ఆకట్టుకుంది, ఈ సందర్భంగా డిప్యూటీ డీఈఓ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి సమాజం పిల్లలలోని ప్రతిభను వెలికి తీయడంలో ఈ పాఠశాల ఎంతో అంకిత భావంతో పనిచేస్తోంది, ఇక్కడి ఉపాధ్యాయుల కృషి, పాఠశాల నిర్వహణ చూపుతున్న శ్రద్ధ అభినందనీయం, బాలల దినోత్సవం ప్రతి ఏడాది జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని చిన్నారుల కోసం జరుపుకునే ప్రత్యేక వేడుక, పిల్లలపై అపారమైన ప్రేమ చూపిన నెహ్రూని గుర్తు చేసుకోవడం అన్నారు, విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్తులో గొప్ప స్థానాలు సాధిస్తారు. ప్రతి రోజు కొత్తగా నేర్చుకుంటూ ముందుకు సాగండి అని సూచించారు, విద్యాభివృద్ధికి ఇలాంటి పాఠశాలలు ఆదర్శం అని అన్నారు, తరువాత పాఠశాలలో జరిగిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది, అనంతరం కరస్పాండెంట్ కుంచం అనంతరెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల స్థాపన నుంచీ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, నాణ్యమైన విద్య, సమగ్రాభివృద్ధి మా లక్ష్యం. పిల్లలు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా ప్రతిభావికాసానికి అవసరమైన కళలు, క్రీడలు, నైపుణ్యాల్లో ముందుకు సాగాలి. అందుకోసం మా ఉపాధ్యాయులు ఎంతో అంకితభావంతో పని చేస్తున్నారు, ప్రతి విద్యార్థి విజయవంతమైన పౌరుడిగా ఎదగాలి అన్నదే మా సంకల్పం అని అన్నారు, అనంతరం ముఖ్య అతిథి డిప్యూటీ డీఈఓను పాఠశాల సిబ్బందితో ఘనంగా సన్మానించిన కరస్పాండెంట్, ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



చాపాడు మేజర్‌న్యూస్ : 58వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాలం భాగంగా శాఖా గ్రంథాలయంం చాపాడు శుక్రవారం బాలల దినోత్సవ సందర్భంగా భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి చాపాడు మండల ఎంఈవో రవిశంకర్ పూలమాలవేసి నివాళులర్పించారు. రవిశంకర్ మాట్లాడుతూ నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా వేడుకలు జరుపుకుంటారు. బాలల దినోత్సవం అంటే భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ 1889 నవంబర్ 14న వతేదిన ఆయన పుట్టినరోజు జరుపుకుంటారు. నెహ్రూ ఎక్కడికి వెళ్లినా పిల్లలను వెతికి మరి ఆప్యాయంగా పలకరించేవారు పిల్లలన్న గులాబీలు అన్న ఆయనకు అమితమైన ప్రేమ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 70మంది విద్యార్థిని విద్యార్థులు ఉర్దూ హైస్కూల్ హెడ్ మాస్టర్ శర్మ గారు ఉపాధ్యాయులు గ్రంథాలయ అధికారి జె శివశంకర్ రెడ్డి బీడీసీ లు రవిశంకర్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి పాఠకులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక సూర్య www.suryaa.com

గత 19 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న

నేటి దినపత్రిక సూర్యకు

విలేకరులు కావలెను.

కడప జిల్లా : జమ్మలమడుగు, బ్రహ్మంగారి మఠం, పెద్దముడియం, మైలవరం, వి.ఎన్.పల్లి, గోపవరం

సంప్రదించాల్సిన నెంబర్లు :

9985763242, 8885763242,

# ఘనంగా బాలల దినోత్సవం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం మండలంలోని సింహాద్రిపురం మోడల్ ప్రైమరీ స్కూల్ నందు నవంబర్ 14 నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించి బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి , ఉపాధ్యాయులు అశ్వత్ రెడ్డి, రాజేశ్వరి, యాస్మిన్ ,లక్ష్మి మరియు అమర్నాథ్ రెడ్డి,మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ మన దేశపు మొదటి ప్రధానమంత్రి అని నెహ్రూకి పిల్లలు అంటే ఎంతో ప్రేమ అని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు పురస్కరించుకొని బాలల దినోత్సవం గా జరుపుకుంటామని పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని ,భావి భారత భవిష్యత్తుకి పునాదుల లాంటి వాళ్లు విద్యార్థులు కాబట్టి విద్యార్థులు మంచి విద్యాబుద్ధులతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నామని వారు పేర్కొన్నారు.

# అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మండలం,తువ్వపల్లె క్రాస్ రోడ్డులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో చాచానెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బి.కె. సురేష్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర అనంతరం మొట్టమొదటి ప్రధానమంత్రి అయిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు బాలలు అంటే ఎంతో ప్రేమ అని ఆయన పుట్టినరోజు నవంబర్ 14వ తేదీ దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం గా నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాల నందు వివిధ ఆటల పోటీలు నిర్వహించి,పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానంతో పాటు విద్యార్థిని విద్యార్థులందరికీ చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మసేవా సమితి అధ్యక్షులు వాగ్దాడం శివశంకర్, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శీను పాల్గొన్నారు.

# ఘనంగా చాచా నెహ్రూ జయంతి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని తిప్పలూరు గ్రామంలోని శ్రీ సాయి చరణ్ హై స్కూల్ లో కరస్పాండెంట్ మోహన్



రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆటల పోటీలు క్విజ్, డ్రాయింగ్ పోటీలలో విజేతలైన సుమారు 300 మంది విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. స్థానిక తన పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈఓ2 ప్రధానోపాధ్యాయులు రామాంజనేయ రెడ్డి నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప మండల పూజ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలోని ఎర్రబెల్ల పంచాయతీ ఎర్రబెల్లిలో శుక్రవారం అయ్యప్పస్వామి మండల పూజ కార్యక్రమాన్ని అయ్యప్ప భక్తులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాములు అందరూ కలిసి అరటి పిలకలతో అంబులం ఏర్పాటుచేసి అయ్యప్ప స్వామి వినాయకుడు సుబ్రహ్మణ్యస్వామి చిత్రపటాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. పులివెందులకు చెందిన గురుస్వాములు వెంకటరామిరెడ్డి హర స్వాములు గ్రామానికి వెళ్లి అయ్యప్ప స్వామి మండల పూజలో పాల్గొని అయ్యప్ప భజనలతో గ్రామమంతా పులకించే విధంగా అయ్యప్ప భజనలు నిర్వహించారు. అయ్యప్ప భక్తులు అయ్యప్ప భజన గీతాలతో అందరినీ ఆకట్టుకున్నారు స్వామి అయ్యప్ప శరణం అయ్యప్ప హరిహరపుత్ర అయ్యప్ప అంటూ భజనలతో అయ్యప్ప స్వామి మండల పూజలు ఎంతో వైభవంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములతో కలిసి ఎర్రబల్లె గ్రామంలో గ్రామోత్సవం నిర్వహించారు అనంతరం అయ్యప్ప భక్తులతో పాటు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 23000 పలికిన అయ్యప్ప లడ్డు..... ఎర్రబెల్ల గ్రామంలోని అయ్యప్ప స్వామి మండల పూజా సందర్భంగా అయ్యప్ప స్వామి దగ్గర ఏర్పాటు చేసిన లడ్డును శుక్రవారం వేలంపాట నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని 23 వేలకు వేలంపాటలో లడ్డును దక్కించుకున్నారు కార్యక్రమంలో ఎర్రబల గురుస్వామి శీనుస్వామి ప్రభాకర్ స్వామి నారాయణస్వామి వంటమాస్టర్ రమణయ్య స్వామి ఎర్రవల్లి ప్రజలు పాల్గొన్నారు.

# నేటి పిల్లలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలు

## కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** నేటి పిల్లలే రేపటి దేశ ప్రగతికి పట్టుకొమ్మలని, భవిష్యత్తు భారతాన్ని నిర్మించేది వారేనని స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. శుక్రవారం పండిట్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలను నెహ్రూ అమీతంగా ఇష్టపడేవారని, వీరిని తీర్చిదిద్దితే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని భావించేవారన్నారు. పిల్లలు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దీనికి అణుగుణంగా శ్రమించి, దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావాలన్నారు. అలాగే పిల్లలు ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సికే దిన్నెలో బాల్యవివాహాల నివారణపై చైతన్య సభ

**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :** జిల్లా స్త్రీ–శిశు సంక్షేమ శాఖ అధికారి వారి ఆదేశాల మేరకు సికే దిన్నె మండలం, సికేదిన్నె పంచాయితీలో మండల స్థాయి" బేటి బచావో- బేటి పడావో "మరియు బాల్యవివాహాల నివారణపై చైతన్య సభను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ శాంతమ్మ గారు బాల్యవివాహాల దుష్పరిణామాలు, వాటి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించారు. పిల్లల రక్షణ, చట్టపరమైన నిబంధనలు, ప్రభుత్వ పథకాల ప్రాధాన్యత గురించి పాల్గొన్న వారికి వివరించారు.డాక్టర్లు రాఘవేంద్ర , కవిత డాక్టర్స్ డే సందర్భంగా బాలల ఆరోగ్య పరిరక్షణపై సూచనలు ఇవ్వగా, ఎంపీడీవో కుళ్లాయి బాబు మహిళా సాధికారతపై ప్రసంగించారు.బాల్యవివాహాలు చట్ట విరుద్ధమని, అలాంటి సంఘటనలు గమనించిన వెంటనే హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలను ఆహ్వానించారు. హెల్ప్‌లైన్ నంబర్లు:

చైల్డ్ హెల్ప్‌లైన్: 1098
వనితా హెల్ప్‌లైన్: 181
పోలీస్ హెల్ప్‌లైన్: 100



ఉచిత న్యాయ సేవ: 15100
ఐసిపిఎస్ సిబ్బంది చైల్డ్ ప్రొటెక్షన్ చట్టాలపై అవగాహన కల్పించగా, లీగల్ అడ్వైజర్ వివిధ చట్టపరమైన నిబంధనలను వివరించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ శాంతమ్మ, ఎంపీడీవో కుళ్లాయి బాబు, డాక్టర్లు రాఘవేంద్ర, కవిత, ఐసిటిఎస్ సిబ్బంది సునీత, పద్మిని, ప్రసన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్లు శ్రీదేవి, లక్ష్మీదేవి, అంగన్వాడి కార్యకర్తలు మరియు మహిళలు పాల్గొన్నారు..

# స్వయంభు నరసింహస్వామి దేవస్థానంలో నేడు కోటి దీపోత్సవ కార్యక్రమం

**బద్వేల్ (గోపవరం)మేజర్ న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వల్ల వారి పల్లె గ్రామంలో వెలసియున్న శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భముగా స్వామివారికి ఎంతో ప్రీతికరమైన శనివారంరోజు కావడంతో అత్యంత వైభవముగా కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య స్వామి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గత



రెండు సంవత్సరాలుగా నిర్విఘ్నముగా నిర్వహిస్తున్నామని దాతల సహకారముతో అత్యంత వైభవంగా కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని అన్ని ఏర్పాట్లతో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రత్యేకముగా శివలింగాన్ని ఏర్పాటు చేసి స్వామివారికి అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరందీపోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమం అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అల్పాహార విందు ఏర్పాటు చేసినట్లు తెలిపారుకావున కోటి దీపోత్సవ కార్యక్రమానికి భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

# శ్రీ వైష్ణవి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వైష్ణవి సిబిఎస్ఇ పాఠశాల నందు జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంఈఓ కొండిశెట్టి, మ్యాక్స్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ జిఎం సతీమణి తృప్తి గౌతమ్ మరియు పాఠశాల చైర్మన్ రామానుజులు హాజరయ్యారు. అనంతరం వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తు కార్యచరణాలు మరియు లక్ష్యాల గురించి ఉపన్యసించారు. అంతేకాకుండా విద్యార్థులలో సృజనాత్మకతను పెంచేందుకు స్టాల్స్, గేమ్స్, డాన్స్, సింగింగ్ మొదలైన ఎంటర్టైన్మెంట్ ప్రోగ్రాం లు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ, దేశంపట్ల విద్యార్థుల బాధ్యత, తరగతి గదిని ఉజ్వల భవిష్యత్తులో పునాదిగా ఎలా మలుచుకోవాలో తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి మాట్లాడుతూ నెహ్రూ యొక్క లక్ష్యాలను గుర్తు చేసుకోవడమే కాకుండా మన వంతు కృషిగా వాటిని అమలుపరచాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లింగాల సొసైటీలో 72వ వార్షికోత్సవాలు

### జండా ఆవిష్కరించిన సొసైటీ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి




**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలం లోని సొసైటీ చైర్మన్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 14 నుండి 20 తారీకు నుండి 20 వ తేదీ వరకు జరుపుకునే సొసైటీ వారోత్సవాలు సందర్భంగా 72 వ వార్షికోత్సవం సందర్భంగా సొసైటీ జెండాను లింగాల సొసైటీ కార్యాలయం నందు సొసైటీ జెండాను ఆవిష్కరించామని ఆయన అన్నారు అలాగే 72 వ సంవత్సరాలుగా సందర్భంగా ఇంకా మునుముందు సొసైటీ రైతులకు సేవలందిస్తోంది, రైతులకు కావాల్సిన ఎరువులు, లోన్లు ఇతర సౌకర్యాల ను రైతుల కు అందిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవలు రైతులకు అందిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సొసైటీ సీఈవో వినోద్ కుమార్,వారి సిబ్బంది సొసైటీ నెంబర్ సుధాకర్ రెడ్డి,మరియు బిజెపి నాయకులు మహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు తిరుపాల్ రెడ్డి , సూర్య ప్రకాష్ రెడ్డి, రాజగోపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆయన నివాసంలో ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలసి పూల బొకే అందజేయడం జరిగింది. బద్వేల్ నియోజకవర్గంలోని పలు సమస్యల పై మాజీ సీఎంతో చర్చించడం జరిగింది. ఆయన స్పందిస్తూ నియోజవర్గంలో ఏ సమస్య వచ్చినా వెంటనే నా దృష్టికి, కడప ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి లేదా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## వైవియు బొటానికల్ గార్డెన్‌లో పరిశుభ్రత కార్యక్రమం




**వైవియు, పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్ 9 ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం బొటానికల్ గార్డెన్‌లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. మొక్కలకి పాదులు తీసి నీళ్లు పోశారు మొక్కల చుట్టూ జొన్న పిచ్చి మొక్కలను తొలిగించి వేరు చేశారు అలాగే బొటానికల్ గార్డెన్‌లో ఉండే ప్లాస్టిక్ సీసాలను, ప్లాస్టిక్ కవర్స్‌ను సేకరించి బయటకు తొలగించారు. ఈ కార్యక్రమంలో బొటానికల్ గార్డెన్ డైరెక్టర్ ప్రొఫెసర్ మధుసూదన్ రెడ్డి, సి నారాయణరెడ్డి, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## లక్కీ డిప్పు డ్రాలో గెలుపొందిన మూడవ తరగతి విద్యార్థి శ్రీనాథ్



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం లోని స్థానిక సెయింట్ ఆంటోని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు లక్కీ డిప్పును ఏర్పాటు చేశారు. ఇందులో ప్రథమ బహుమతి సైకిల్‌ను కలసపాడు టౌన్ విద్యార్థి అయిన శ్రీనాథ్ కైవసం చేసుకున్నాడు. లక్కీ డ్రాలో గెలుపొందిన విద్యార్థి కి యాజమాన్యం వారు సైకిల్ ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని సవరించండి !

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి ఎస్టీయు కడప జిల్లా శాఖ విజ్ఞప్తి



**పులివెందుల మేజర్‌న్యూస్:** విద్యా హక్కు చట్ట సవరణ ద్వారా ఇన్ సర్వీసు టీచర్లను టెట్ నుండి మినహాయించేలా కృషి చేయాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి ఎస్టియు కడప జిల్లా శాఖ అధ్యక్షుడు నర్రెడ్డి సంగమేశ్వర రెడ్డి, సంఘ వేంపల్లి, పులివెందుల ప్రాంతీయ నాయకులు ఆయన స్వగృహంలో కలిసి విజ్ఞప్తి చేశారు 25 నుంచి 30 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో సర్వీస్ కలిగిన వారు కూడా నేడు మరల టెట్టు పరీక్ష రాసి అర్హత నిరూపించుకోవాల్సిన అవసరం ఏముందని విద్యా హక్కు చట్టంలోని 23వ సెక్షన్‌ను సవరించేలా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి లక్ష ఇరవై వేల మంది ఉపాధ్యాయుల సమస్యను తీసుకెళ్లాలని ఈలోపు రాష్ట్ర ప్రభుత్వం కూడా రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో వేయాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఒకవైపు న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు చట్టసభల్లో పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని ఎస్టియు నాయకులు ఎమ్మెల్సీ కోరారు అలాగే అశాస్త్రీయమైన లోపభోయిష్టమైన విధానంలో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని ప్రథమ్ అనే ఎన్జీవో ఈ ప్రశ్న పత్రాలు తయారు చేయడం వలన పాఠ్యపుస్తకాలలోని కంటెంట్‌కు ప్రశ్నాపత్రాలకు సంబంధమే లేదని ఒకటి మరియు రెండు తరగతుల విద్యార్థికి 8 పేజీల ప్రశ్నాపత్రం 80 మార్కులకు ఇచ్చి రెండున్నర గంటలో రాయమనడం ప్రతి ప్రశ్న అప్లికేషన్ మెథడ్‌లో ఉండటం పాఠ్య పుస్తకాలలోని అంశాలు కాకుండా ఇతర అంశాలు పరీక్షలకు రావడం ఫలితంగా విద్యార్థికి పరీక్షలపై నమ్మకం పోతుందని పరీక్షలు అంటే ఒక భయోత్పాత వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని ఉపాధ్యాయులకు కూడా ఇది విపరీత పని ఒత్తిడి గా ఫలితం లేని పనిగా మారిందని రాబోవు విద్యాసంవత్సరానికైనా అసెస్మెంట్ పుస్తకాలను పక్కన పెట్టాలని మూల్యాంకన విధానాన్ని సవరించేలా విద్యాశాఖకు సూచన చేయాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం నేతలు ఎమ్మెల్సీ ని కోరారు. అలాగే ఆప్షనల్ హాలిడేల విషయంలో కూడా విద్యాశాఖ తీసుకున్న నిర్ణయం సరికాదని ప్రభుత్వ కార్యాలయాల మాదిరి కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు ఆప్షనల్ హాలిడేని పాఠశాల మొత్తానికి ప్రకటించాలని కోరారు. ఎస్టియు చేసిన ప్రాతినిధ్యం పై ఎమ్మెల్సీ స్పందిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయమై తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామని ఇన్ సర్వీసు ఉపాధ్యాయులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు అలాగే రాష్ట్రోపాధ్యాయ సంఘం నేతలు చూపించిన సమ్మె టు వన్ ప్రశ్నాపత్రాలను లోపభోయిష్టమైన పద్ధతిలో రూపొందించిన ప్రశ్నాపత్ర విధానాన్ని ఆయన పరిశీలించారు దీనిపై విద్యాశాఖ డైరెక్టర్ కు మరి డైరెక్టర్ కు తగిన సూచనలు చేస్తామని మార్పుకు ప్రయత్నం చేస్తామని వారు హామీ ఇచ్చారు. అలాగే కడప జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి సుధాకర్ రెడ్డి, జి.శివారెడ్డి,దాదా పీర్ అంగడి నాగేంద్ర కె.వి భాస్కర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,ఏవి సుధాకర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,ఎస్ ధర్మారెడ్డి,జనార్దన్ రెడ్డి,శ్యామ్, వై.బాస్కర్ రెడ్డి,కుళాయి బాబు,గోవిందు,రాజశేఖరరెడ్డి, మహబూబ్ బాష,ముని బాబు, ఆలీబాబు, బి.మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి మండల స్థాయి విజేతలు ఎంపిక



**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు మండల స్థాయి పరీక్షలు మంగళవారము స్థానిక బాలాజీ నగర్‌లోని యూటీఎఫ్ భవన్ నందు నిర్వహించడం జరిగినది ఇందులో దాదాపు 55 స్కూలు పాల్గొన్నాయి 45 ప్రైవేట్ స్కూళ్లు 10 గవర్నమెంట్ స్కూళ్లు పాల్గొన్నాయి ఓం శాంతి నగర్ లోని సాయి విజ్ఞాన్ స్కూల్ ప్రథమ బహుమతి పొందగా ద్వితీయ తృతీయ స్థానాల్లో నాగార్జున మోడల్ స్కూల్ టౌన్ నాగార్జున మోడల్ స్కూల్ రామరాజు పల్లి వచ్చాయి అట్లే గవర్నమెంట్ స్కూల్స్ ప్రథమ స్థానంలో వై ఆర్ జెడ్ పి గర్ల్స్ హై స్కూల్ జయనగర్ కాలనీ ద్వితీయ స్థానంలో ఎం సి హెచ్ ఎస్ గాంధీ నగర్ స్కూలు మూడవ స్థానంలో జడ్పీహెచ్ఎస్ ముత్రాసు పల్లి స్కూలు వచ్చాయి మొదటి బహుమతి పొందిన స్కూళ్లు జిల్లా స్థాయికి అర్హత సాధించాయి ఈ చెకుముకి సైన్స్ సంబరాలు జిల్లా వ్యాప్తంగా దాదాపు 400 స్కూళ్లలో జరిగినట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ శివరాం తెలియజేశారు అట్లే ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తెలుగు టీచర్ అరుణమ్మ సైన్స్ టీచర్ రామసుబ్బమ్మ సునీతమ్మ గోవిందు భాస్కర్ సీనియర్ జెవివి నాయకులు వెంకటేశ్వర్లు రమణ పాల్గొన్నారు విజేతలకు బహుమతులు ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్. వీర సుదర్శన్ రెడ్డి గారు అందజేశారు ఈ కార్యక్రమాన్ని ఆద్యంతం సజావుగా నడిపించినటువంటి స్కూల్ యాజమాన్యాలకు జన విజ్ఞాన వేదిక తరపున ధన్యవాదములు తెలిపారు.

## జాతీయ గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధి పథకం పైన గిరిజన రైతులకు అవగాహన కార్యక్రమం

### పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని శుభం కన్వెన్షన్ హాలులో పులివెందుల వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలు పులివెందుల ,చక్రాయపేట, వేంపల్లి ,వేముల, లింగాల మండలాలకు సంబంధించిన గిరిజన గ్రామాల రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమము నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ కేంద్రంలోని టెక్నికల్ వ్యవసాయ అధికారి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన జాతి ముద్దుబిడ్డ అయినా మరియు స్వతంత్ర సమరయోధుడు అయినటువంటి బిర్సా ముండా వారి పేరు మీదుగా కేంద్ర ప్రభుత్వం జాతీయ గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధి పథకాన్ని రూపొందించి గిరిజన ప్రాంతంలోని గ్రామాలలో మౌలిక సదుపాయాలు విద్య, వైద్యం, వ్యవసాయం సమగ్రంగా అభివృద్ధి దిశగా కేంద్ర ప్రభుత్వం 2024 అక్టోబర్ 2వ తేదీన ఈ పథకానికి రూపకల్పన చేశారు ఇందులో భాగంగా గిరిజన ప్రాంత ప్రజలను, రైతులను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా ఆయా గ్రామాలలో అన్ని రకాల మౌలిక వసతులు విద్యా ,వైద్యము, వ్యవసాయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ పథకానికి రూపకల్పన చేశారని ఆయన గిరిజన రైతు ఉద్దేశించి తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో గిరిజన గ్రామాలలో రైతులు పండించే వివిధ రకాల పంటలు మరియు వాటి యాజమాన్య పద్ధతులు అధిక దిగుబడి సాధించడానికి కావాల్సిన మెలకువలను మరియు పంటల సరళి సమగ్ర సస్యరక్షణ విధానాలను మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులను జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ కృష్ణప్రియ గిరిజన రైతులను ఉద్దేశించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గిరిజన రైతుల అభ్యున్నతి కొరకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా రానున్న కాలంలో రైతులకు వివిధ రకాల సబ్సిడీ యూనిట్లు ఎరువులు, పురుగుమందులు అదేవిధంగా విత్తనాలను ఇచ్చే కార్యక్రమానికి నాంది కాబోతుందని రానున్న కాలంలో గిరిజన ప్రాంత రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా వివిధ రకాల పనిముట్లు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని అదేవిధంగా వ్యవసాయ రంగంలో గిరిజన రైతు బిడ్డలు ఆదర్శంగా నిలవాలని గిరిజన రైతులను ఉద్దేశించి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు శివశంకర్ రెడ్డి, చెన్నారెడ్డి, రమేషు, ఓబులేసు, చంద్రశేఖర్ రెడ్డి మరియు టెక్నికల్ వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి మరియు రైతు సేవ కేంద్రాల సిబ్బంది గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పూసలవాడ స్కూల్ విద్యార్థుల ప్రమాదం ఘటనపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి

### ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బద్వేలు పట్టణంలోని పూసల వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులతో పనులు చేయించుకొని విద్యార్థులు ప్రమాదానికి గురికావడానికి కారణమైన ఘటనపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి పీఈటి రమేష్ ను వెంటనే సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. బద్వేలు పట్టణంలోని గోపవరం మండల పరిధిలో గల పూసలవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పిఈటి రమేష్ విద్యార్థులతో సొంత పనులు చేయించుకుంటూ విద్యార్థుల ప్రమాదానికి కారణమయ్యాడని వారు తెలిపారు. పాఠశాలలోని 7వ తరగతి విద్యార్థి, 10వ తరగతి విద్యార్థులను పిఈటి రమేష్ తన బైక్ తీసుకు రమ్మని చెప్పగా విద్యార్థులు బైక్ తీసుకొచ్చే సమయంలో ప్రమాదానికి గురై విద్యార్థులు కాళ్ళు, చేతులు విరిగి తీవ్రంగా గాయపడ్డారని వారు తెలిపారు. పాఠశాల సమయంలో విద్యార్థులతో పని చేయించుకుంటూ వారు ప్రమాదానికి గురైతే కనీసం వారిని హాస్పటిల్ కి కూడా తరలించకుండా నిర్లక్ష్యం వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పిఈటి, పాఠశాల సిబ్బందిపై వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## చారిత్రక నేపథ్యం వున్న కడప పాత కలెక్టరేట్‌ను హెరిటేజ్ మ్యూజియంగా మార్చాలి

### ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం. ఓబులేసు యాదవ్



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** శుక్రవారం కడపలోని పాత కలెక్టరేట్ కార్యాలయాని ఆర్ఎస్ఎఫ్ బృందం పర్యటించారు. ఈ సందర్భంగా డి. యం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ 78 సం.ల స్వాతంత్ర భారతంలో ఎన్నో కీలక ఘట్టలకు పాత కలెక్టరేట్ వేదిక అయ్యింది. కడప జిల్లా ప్రజల పరిపాలన కు పాత కలెక్టరేట్ కేంద్ర బిందువుగా వుంటూ ఎన్నో చారిత్రక నిర్ణయాలు జరిగాయి. అయితే నేడు అంత చారిత్రక నేపథ్యం వున్న భవనాలు శిధిలావస్థలో ఉన్నాయని, దీనికి ప్రధాన కారణం అధికారుల నిర్లక్ష్యం అన్నారు. గతంలో హెరిటేజ్ మ్యూజియం గా ప్రతిపాదించినప్పటికి, జిల్లా అధికారుల వలన అది నెరవేరలేదని అన్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి పాత కలెక్టరేట్‌ను హెరిటేజ్ మ్యూజియంగా మార్చాలని, దీని నేపథ్యంలో అర్కియాజికల్ సర్వే అఫ్ ఇండియా దృష్టికి కూడా తీసుకుపోయి ఇంకా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దస్తగిరి, జిల్లా అధ్యక్షులు శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** భారత ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు శుక్రవారం ఖాజీపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ హాజీ గౌస్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రానంతరం సుదీర్ఘకాలం ప్రధానమంత్రిగా పనిచేసే పంచవర్ష ప్రణాళికలను తీసుకువచ్చి దేశ అభివృద్ధి లో కీలకపాత్ర నెహ్రూ వహించారని తెలిపారు. శాంతియుత పాలన అందించడంలో నెహ్రూ ముందున్నారని, నేటి యువతకు ఆయన ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ హాజీ గౌస్, రచయిత షేక్ ఇంతియాజుద్దీన్, అన్వర్,ఓబుల్ రెడ్డి, టి రమణ,తదితరులు పాల్గొన్నారు

# టెట్ మరియు సిపిఎస్‌ను రద్దు చేయాలి

### ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నాలో ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి






**కలసపాడు మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ లోకాన్ని గందరగోళానికి గురిచేస్తూ, లక్షలాదిమంది భవిష్యత్తుకు ప్రమాదకరంగా పరిణమించిన టెట్, సిపిఎస్‌ను రద్దు చేయాలని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. ఎస్టియు అనుబంధ జాతీయ ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం ఏఐఎఫ్ఇటిఓ (ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్) జాతీయ ప్రధాన కార్యదర్శి సుధాకర్ సావంత్ ఆధ్వర్యంలో దేశ రాజధాని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర శుక్రవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రమణారెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా టెట్ పాస్ కావలయునన్న సుప్రీంకోర్టు ఉత్తర్వుల విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూడడం తగదన్నారు. వెంటనే స్పందించి విద్యాహక్కు చట్టంలో సవరణలు చేసి 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులందరికీ టెట్ నుండి మినహాయింపునివ్వాలన్నారు. అదేవిధంగా సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలన్నారు. పదవీ విరమణ తర్వాత ఉపాధ్యాయుల కుటుంబాలను నడిరోడ్డు పాలు చేసే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ విద్యను ప్రైవేటీకరణ మరియు కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసే ప్రక్రియకు అడ్డుకట్ట వేయాలన్నారు. విద్యకు కేంద్ర బడ్జెట్లో 10% రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలన్నారు. ఉపాధ్యాయులకు గుదిబండగా మారిన బోధనేతర పనుల నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులనుప్రారంభించాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమో 57ను వర్తింపజేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఏఐఎఫ్ఇటిఓ అనుబంధ సంఘాలతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో దేశంలోని అన్ని రాష్ట్రాల యందలి ఉపాధ్యాయ సంఘాలు,సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డయాబెటిస్ డే సందర్భంగా అర్జున్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం

### మరో 6 ప్రాంతాల్లో ఉచితంగా రక్త పరీక్షలు - అర్జున్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అర్జున్ అవ్వారు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** వరల్డ్ డయాబెటిక్ డేను పురస్కరించుకొని నగరంలోని అర్జున్ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచిత డాక్టర్ కన్సల్టేషన్ ఫీజుతో పాటు ఆర్.బి.ఎస్., బిపి తదితర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అర్జున్ హాస్పిటల్ చైర్మన్, ప్రముఖ జనరల్ ఫిజీషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ అర్జున్ కుమార్ వారు రోగులను ఉచితంగా పరీక్షించి తగు వైద్య సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ మాట్లాడుతూ వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా డయాబెటిక్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అర్జున్ హాస్పిటల్‌తో పాటు కడప నగరంలోని ఎస్బిఐ కాలనీ, ఎల్ఐసి కార్యాలయం, బిల్డప్ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరం కొనసాగిందన్నారు. అలాగే మాధవరం, మైదుకూరులోనూ ఉచితంగా ఆర్బీఎస్, బీపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. వారందరినీ కూడా డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా ఉచితంగా పరీక్షించామని చెప్పారు. ఏకకాలంలో ఆరు ప్రాంతాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలకు 960 మంది హాజరయ్యారని వివరించారు. షుగర్ వ్యాధిగ్రస్తులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు షుగర్ వైద్య నిపుణున్ని సంప్రదించి తగు సలహాలు సూచనలు పాటించాలన్నారు. శరీరంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంచుకోవాలని, మందులను క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు. అర్జున్ హాస్పిటల్ లో క్రిటికల్ కేర్, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, కాస్మోటిక్ గైనకాలజీ వైద్య విభాగాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్పొరేట్ స్థాయి వైద్య చికిత్సలు అర్జున్ హాస్పిటల్లో అందుబాటులో ఉన్నాయని ఉమ్మడి కడప జిల్లా ప్రజలందరూ లభించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్జున్ హాస్పిటల్ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లోని ఇండ్లకు యాజమాన్య హక్కుల పత్రాలు పంపిణీ

### డిడిఓ రామాంజనేయులు - డిఎల్‌పిఓ నూర్జహాన్




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వామిత్వ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని ప్రజలకు వారి ఇండ్లకు యాజమాన్య హక్కుల పత్రాలు పంపిణీ చేసినట్లు డిడిఓ రామాంజనేయులు, డిఎల్‌పిఓ నూర్జహాన్‌లు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మనేరాంపల్లి, ఎల్లాల కోటాల్ గ్రామాలలో స్వామిత్వ కార్యక్రమం ఎంపీడీవో జె.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిడిఓ రామాంజనేయులు, డిఎల్ పివో నూర్జహాన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ప్రతి ఒక్కరికి ఇంటి పత్రాలు లేనందున గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సర్వే చేసి ఇంటి యాజమాన్య హక్కు పత్రాలను తయారుచేసి, ఇంటి యజమానులకు అందజేశామని తెలిపారు. ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలోని ఇంటి యజమానులకు సర్వే చేసి పత్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు మీ ఇంటి దగ్గరికి వచ్చినప్పుడు మీ ఇంటికి సంబంధించిన వివరాలు తెలియజేయాలని ప్రజలకు ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ , గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ , చల్లబషాయపల్లె మాజీ సర్పంచ్ సంఘన లక్ష్మీనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా టిడిపి

### రూ.5 లక్షల పరిహారం




రాజుపాళెం,మేజర్‌న్యూస్: వెలవలి గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్త మద్దూరు హుస్సేనయ్యకుఆక్సిడెంట్ అయ్యి ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సిఫారసు మేరకు బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం మంజూరుఅయింది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ నిధి నుండి రూ 5 లక్షలు భీమా మంజూరు చేశారు, శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో చెక్కును ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఆదేశానుసారం మృతుని భార్య మద్దూరు లక్ష్మీదేవికి 5 లక్షల రూపాయల చెక్కును అందజేసిన టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, వెలవలి గ్రామ పంచాయతి మాజీ సర్పంచ్ పొన్నపురెడ్డి ప్రతాప్ రెడ్డి అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ ని జీవితాంతం మరవమని తెలిపారు.

## రేషన్ సక్రమంగా అందించాలని వినతి

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పట్టణ పరిధిలోని 11వ షాపు ప్రభుత్వ చౌక దుకాణం డీలర్ తమకు రేషన్ సక్రమంగా ఇవ్వలేదని. ప్రతినెల రేషన్ సక్రమంగా అందించాలని కోరుతూ తహసిల్దార్ శోభన్ బాబుకు ఆ షాపుకు సంబంధించిన కార్డుదారులు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల రేషన్ తీసుకోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. రేషన్ షాపు డీలర్ రేషన్ అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని వారు వాపోయారు. ఎప్పుడు రేషన్ కోసం ప్రభుత్వ చౌక దుకాణం దగ్గరికి వెళితే షాపు మూసి ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ప్రభుత్వం అందిస్తున్న సరుకులను సక్రమంగా ఇవ్వాలని కోరుతూ వారు వినతి పత్రం అందజేసినట్లు తెలియజేశారు. ఈ విషయంపై తహసిల్దార్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేసినట్లు కార్డుదారులు తెలిపారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక ఉర్దూ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆ పాఠశాలలో ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా పాల్గొని భారతరత్న పండిట్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం పిల్లలకు చాక్లెట్ లు పంచి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఆప్ సభ్యులు గౌస్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలి

శానిటరీ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య సమస్యలు పరిష్కరించాలని శానిటరీ అధికారులను ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని 1 వ వార్డు బొల్లవరంలో వర్షాలు పడి డ్రైనేజీ కాలువల నందు వర్షపు నీరు పోవడం లేదని స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు డ్రైనేజీ కాలువలను పరిశీలించి, డ్రైనేజీ కాలువలో పూడికతీత పనులు చేపట్టాలని, కాలువ మీద ఉన్న అక్రమణలు తొలగించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి, ఇవి సుధాకర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసులు రెడ్డి, టీఎన్టీయుసి జిల్లా అధ్యక్షుడు చింతకుంట కుతుబుద్దీన్, మున్సిపాలిటీ ఎంఈ శ్రీనివాసులు, డిఈ రాజేష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు నూర్ భాష,సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించాల్సిందే- మున్సిపల్ కమిషనర్ శేష ఫణి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలో నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న డ్రైనేజీ ఫుట్ పాతులపై ఆక్రమణలు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ శేష ఫణి తెలియజేశారు. శుక్రవారం నాలుగు రోడ్ల కూడలిలో ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రగుంట్ల నాలుగు రోడ్ల కూడలిలో ఫుట్పాత్ డ్రైనేజీలపై చిరు వ్యాపారస్తులు ఆక్రమణలు గురిచేసినట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఆక్రమణలు గురి కావడంతో పాదాచారులు రోడ్డుపై వస్తూ ఉండటం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కావున చిరు వ్యాపారస్తులు డ్రైనేజీ ఫుట్ పాతులపైన ఆక్రమణలు గురి చేస్తే మున్సిపల్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## కొండపేట దేవస్థానంలో నవగ్రహాల ధ్వంసం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని కొండపేట గ్రామంలో ఉన్న శతాబ్దాల నాటి ప్రాచీన దేవస్థానంలో గుర్తు తెలియని వ్యక్తులు నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేయడంతో స్థానికంగా తీవ్ర చర్చనీయంగా మారింది.ఆలయంలో జరిగిన ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే బీజేపీ జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి,చెన్నూరు మండల బీజేపీ అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి,జిల్లా నాయకులు గోవింద్ గణేష్,ఇట్టెం శివరాం, శ్రీనివాస రాజు,వెంకటసుబ్బయ్య సంఘటన స్థలానికి చేరుకుని ప్రత్యక్షంగా పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమస్యను వారు చెన్నూరు సీఐ కృష్ణారెడ్డికి తెలియజేయగా సీఐ సూచనల మేరకు నవగ్రహాల ధ్వంసం పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.కేసు విచారణ వేగవంతంగా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.దేవస్థానం భద్రతను దృష్టిలో ఉంచుకుని సీఐ కృష్ణారెడ్డి వెంటనే చర్యలు తీసుకొని దేవస్థానం పరిసర ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రేపటి నుంచి మండల దీక్ష పూజలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక పెన్నానది ఒడ్డున వున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు నవంబర్ 16 నుండి డిసెంబర్ 26 వరకు మండల పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఆలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రేపటి నుంచి ప్రారంభమయ్యే ఈ మండల పూజలలో భాగంగా ఉదయం 4 గంటలకు మహా గణపతి హెూమం, 4:30 కి అభిషేకం, 5:30కిసర్వ దర్శనం, తదుపరి అయ్యప్ప మాలధారణ, 7 గంటలకు రథోత్సవం, 8 గంటలకు మహా నైవేద్యం, 9 గంటలకు నవ కలశ స్థాపన, 9:45 కు అభిషేకం, 10 గంటలకు బిక్ష దాతల పూజ, 10:30 గంటలకు విశేషంగా ధర్మశాస్త్ర హెూమం, 12 గంటలకు మహా పూర్ణాహుతి, తదుపరి బిక్షా కార్యక్రమం, సాయంత్రం 4:30 గంటలకు సర్వ దర్శనం, 5 కు మహా పడి పూజ, 6:30 కి రథోత్సవం, 7:45 నుండి బిక్ష దాతల పూజ, 8:15 కు హరివరాసనం, 8:30 కు రాత్రి బిక్షా కార్యక్రమం నిర్వహిస్తున్నామని వివరించారు. కాగా ఈనెల 30వ తేదీ అంగరంగ వైభవంగా లక్షార్చన మహెూత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. దాదాపు 35 వేల మందికి అన్నప్రసాదం అందిస్తామన్నారు. డిసెంబర్ 12న మేళ తాళాలతో స్వామి వారి గ్రామోత్సవం నిర్వహిస్తున్నామని,



దీపాలు మోసే మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సంఘం సభ్యులు సతీష్, వల్లంకొండు మనోహర్, నాగేంద్ర స్వామి, నవీన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దుదాం

ఎంపీడీవో కేజియా




**కమలాపురం మేజర్‌న్యూస్ :** అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పరం భాగస్వాములుగా ఉంటూ సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామ పంచాయతీలను ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిది దిద్దుదామని ఎంపీడీవో కేజియా తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో సభ భవనమందు రెండవ రోజు పచ్చదనం పరిశుభ్రత పై డ్వాక్రా సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమష్టి కృషితో ఆయా గ్రామాలను, పరిశుభ్ర గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దుకోవడమే సుస్థిరాభివృద్ధి లక్ష్యమన్నారు. గ్రామాల్లో తాగునీటి వసతి, పరిపభ్రత, పచ్చదనం అనేవి నిరంతర ప్రక్రియలుగా కొనసాగుతూ ఉండాలన్నారు. ఈ పనులు నక్రమంగా జరగకుంటే మానవ మనుగడ కుంటుపడుతుందానరు న్నారు. గ్రామాల్లో సుస్థిరత లక్ష్యాల సాధనలో భాగంగా పరిశుభ్రత, పచ్చదనం కోసం ఆయా గ్రామాల పంచాయితీ సర్పంచులు, ఉపసర్పంచులను భాగ స్వామ్యులుగా చేసుకొనే బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై వుందన్నారు. ముఖ్యంగా తడి, పొడి చెత్త సేకర దాన్ని వేరు చేసే పద్ధతులు, వర్మీ కంపోస్ట్ తయారీపై క్షుణ్ణంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఏపీఎం, గంగాధర్, డ్వాక్రా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రూ. 38 లక్షల వ్యయంతో గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమిపూజ



**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలంలోని మిద్దెల గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో మైథిలి, బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో రూ.38 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజలు వారి యొక్క పనుల కోసం ఇతర గ్రామంలో ఉన్న సచివాలయానికి వెళ్లకుండా వారి గ్రామంలోనే సమస్యలు పరిష్కరించుకునేందుకు నూతన సచివాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. పనులు వేగవంతంగా చేసి అతి త్వరలో గ్రామ సచివాలయ సేవలు ప్రజలకు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ పుల్లయ్య,ఉపాధి హామీ ఎపిఓ జయరాములు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగేంద్ర రెడ్డి, కాంట్రాక్టర్ బాల గురువిరెడ్డి, సర్పంచ్ చిన్న ఖాజావలి, టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, పోలిరెడ్డి,పీరావలీ,కొండారెడ్డి, రోషి రెడ్డి ,వెంకటరామిరెడ్డి, రామనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి బావి భారత పౌరులుగా ఎదగాలి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా ఎదగాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య పేర్కొన్నారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని చింతకుంట అంగన్వాడి కేంద్రంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ చాచాజీ కి పిల్లలంటే ఎంతో ఇష్టంగా భావించేవారు అని ఆయన పుట్టినరోజున బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆమె అన్నారు. కార్యక్రమంలో చింతకుంట పంచాయతీ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ కార్యకలాపాలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** బాలల దినోత్సవం సందర్భంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నగరంలోని విద్యా మందిర్ పాఠశాలల్లో సృజనాత్మకతను వెలికి తేవడానికి అనేక సైన్స్ కార్యక్రమాలు నిర్వహించబడినవి. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఈ రోజును బాలల దినోత్సవంగా నిర్వహిస్తారు. పిల్లలపై అపారమైన ప్రేమ చూపే నెహ్రూను అందరూ ప్రేమతో "చాచా నెహ్రూ" అని పిలిచేవారు. పిల్లల విద్య, శాస్త్రజ్ఞాన అభివృద్ధి, జిజ్ఞాసా పెంపుదల పట్ల నెహ్రూ చూపిన ఆసక్తిని స్మరించుకుంటూ జన విజ్ఞాన వేదిక ఈ సైన్స్ కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహించింది. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, పరిశోధనా మనస్తత్వం, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు అనేక సులభమైన ఆసక్తికర సైన్స్ ప్రయోగాలు, హస్తకళా కార్యక్రమాలు, సమస్య పరిష్కరణల వంటి చర్యలను నిర్వహించగా చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు బాల బయన్న, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సమత విభాగం కన్వీనర్ అరుణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ "శాస్త్రం పుస్తకాలకే పరిమితం కాదుబీ చేతులతో చేస్తూ నేర్చుకోవడం ద్వారా పిల్లలలో నిజమైన శాస్త్రీయ ఆలోచన పెరుగుతుంది. చాచా నెహ్రూ ఆశించినట్లుగా పిల్లలు ప్రశ్నించే స్వభావం, పరిశీలనా శక్తి పెంపొందేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరం," అని తెలిపారు.

## స్పందించిన విద్యుత్ అధికారులు

### హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
### నేటి దినపత్రిక సూర్య వార్త ఎఫెక్ట్




**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం లోని ముత్తుకూరు - బద్వేలు ప్రధాన రహదారి కమలకూరు- మన్యం వారిపల్లె గ్రామాల రహదారిలో ఎపీ ఫైబర్ నెట్వర్క్ వైరు కరెంటు స్తంభాల గుండా తీయడంతో ఆ వైరు కిందకు జారి ఆర్టీసీ బస్సు, స్కూల్ వ్యాన్లు, జెసిబి, లారీలు లాంటి పెద్ద వాహనాలు లోడుతో వెళ్లేటప్పుడు వాహనాలకు తగులుతూ అసౌకర్యంగా ప్రయాణిస్తున్నారు ఏమవుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతుండడంతో శుక్రవారం అధికారుల నిర్లక్ష్యం అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు అనే కథనం నేటి దినపత్రిక సూర్య పేపర్ లో ప్రచురితం కావడంతో వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ విజయ్ కుమార్ సంబంధిత అధికారులను సమస్య ఉన్న ప్రదేశానికి పంపించి వాహనాలకు తగులుతున్న ఫైబర్ వైరును కరెంట్ స్తంభాలకు ఎత్తైన ప్రదేశంలో లాగి వైరు కిందకు జారకుండా బిగించారు నేటి దినపత్రిక సూర్య వార్త కు విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదాన్ని నివారించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు

### చదువు ప్రాధాన్యతపై చైతన్యం
### బాల్య వివాహాల నివారణపై అవగాహన
### పైడికాలువలో - సిడిపిఓ శ్రీలత..



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పైడికాలువ సచివాలయంలో శుక్రవారం బాలల దినోత్సవం వేడుకలు మరియు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిడిపిఓ శ్రీలత, ఎంఈఓ ఎస్. కరిముల్లా, అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి, అడ్వకేట్ ఉమా పాల్గొన్నారు, బాలల దినోత్సవ సందర్భంలో సిడిపిఓ శ్రీలత విద్యార్థిని విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు, బాలల సంక్షేమం, చదువుకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమాజానికి మంచి పౌరులను తయారు చేసుకోవాలి అని చెప్పారు, అలాగే, గ్రామంలో వచ్చిన ప్రజలకు బాల్య వివాహాల నివారణ, చట్టపరమైన నిబంధనలు, ప్రభుత్వ పథకాలు, బాలరక్షణ, మహిళ సాధికారత, ఆరోగ్యపరమైన అంశాలపై అవగాహన కల్పించారు, బాల్య వివాహాలు చట్టవిరుద్ధం, ప్రతి ఒక్కరికి పిల్లల హక్కులు, రక్షణకు సంబంధించిన చట్టాలను తెలుసుకొని పాటించడం అత్యవసరం అన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్డీఏ కూటమి విజయం హర్షణీయం

### జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** బిహార్ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం హర్షణీయమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశమంతా తిరుగుతూ ఓటు చోరి జరిగిందని చెబుతున్నా బిహార్ ప్రజలు ఎన్డీఏ కూటమికీ అధికారం ఇచ్చారన్నారు. ఓటు శాతం పెరిగి యువత నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరిచారన్నారు. దేశ బధ్రత బిజెపితోనే సాధ్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, దొంతుసుమన్, సునీల్, సంతోష్, సురేష్, వెంకటేష్, చరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలరే రేపటి పౌరులు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకరయ్య



చాపాడు మేజర్‌న్యూస్: నేటి బాలరే రేపటి పౌరులని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకరయ్య అన్నారు. చాపాడు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పండిట్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం కార్యక్రమంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను నెహ్రూ అమీతంగా ఇష్టపడేవారని, వీరిని తీర్చిదిద్దితే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని భావించేవారన్నారు. పిల్లలు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దీనికి అణుగుణంగా శ్రమించి, దేశానికి ఉపయోగపడే గొప్ప పౌరులుగా తయారు కావాలన్నారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా వారికి దేనిపై శ్రద్ధ ఉందో తల్లిదండ్రులు. ఉపాధ్యాయులు ఆలోచించాలని అప్పుడే భావి భారత పౌరులుగా కుటుంబానికి దేశానికి ఉపయోగకరంగా ఉంటారని తెలిపారు. ఎస్ఐ చిన్న పెద్దయ్య మాట్లాడుతూ క్రీడా పరంగా శ్రీ చరణ్ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయాలన్నాలన్నారు. ఈ కార్యక్రమంలో. యూనియన్ లీడర్లు శీను, శ్యాంసుందర్ రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు చిత్రాల శ్రీనివాసులు, ఎంఈఓ-1 రవిశంకర్,ఎం ఈ వో -2 వంశీకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## మహర్షి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ బాలల దినోత్సవ వేడుకలు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ మహర్షి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ కొండిశెట్టి మరియు స్కూల్ కరస్పాండెంట్ మోహన్, భాస్కర్ హెడ్మాస్టర్ బాల ఓబయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ గొప్పతనాన్ని ఆయన చేసిన సేవలు అమోఘమని తెలిపారు. స్కూల్ యాజమాన్యం స్కూల్ ఉపాధ్యాయులతో కలిసి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం ఎఫ్ ఎ టు లో మంచి మార్కులతో ఫస్ట్ ర్యాంకు వచ్చిన వారికి మెడల్స్ అందజేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విషయం హర్షణీయం

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** తెలంగాణలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం హర్షణీయమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థిని మాగంటి సునీతపై విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బిజెపి అభ్యర్థికి డిపాజిట్ కూడా దక్కలేదని తులసిరెడ్డి అన్నారు.



## జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించాలి

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** విద్యార్థులు తమ జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి ముందుకు సాగాలని సామాజికవేత్త డా.వి.బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలోని ఎన్ఎస్ఎస్ 3,9 విభాగాల ఆధ్వర్యంలో భారతరత్న, తొలిప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా విద్యార్థులకు కెరీర్, గైడెన్స్ లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తల్లి తొలి గురువు అని, తార్కికంగా ఆలోచించే సామర్థ్యాన్ని పెంపొందించుకుని మూఢనమ్మకాలపై పోరాడాలన్నారు. ఆత్మహత్య లాంటి తీవ్రమైన నిర్ణయాలను తీసుకుని తల్లిదండ్రులకు తీవ్ర మనోవేదన మిగల్చకూడదన్నారు. నేటి బాలలు రేపటి పౌరులని, సమ సమాజ నిర్మాణంలో వీరి పాత్ర కీలకమని, సమాజాన్ని పట్టిపీడిస్తున్న అంశాలపై అలుపెరుగని పోరాటం చేసి, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల చాటి చెప్పే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన యూనివర్సిటీ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు విశ్వనాథ్, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి




గుప్తా ఏఓ డా.రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, అధికారులు అనిత, పవన్ కుమార్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీహార్‌లో బిజెపి గెలుపుతో బద్వేల్‌లో సంబరాలు



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** ఇటీవల జరిగిన బీహార్‌అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ మద్దతుదారులు అధిక సీట్లలో గెలుపొందడం బీహార్ లో బిజెపి పార్టీ మద్దతుదారులు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా అసెంబ్లీసీట్లు గెలుపొందడంతో బద్వేల్ బిజెపి సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి సతీష్ పలువురు బిజెపి నాయకులు శుక్రవారం నాలుగు రోడ్ల కూడలి నందు కేక ను కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రధానమంత్రిమోడీ నాయకత్వంలో దేశప్రజలు సుఖ సంతోషాలతో స్వేచ్ఛ వాయుజీవులుగా ఆనందంగా గడుపుతున్నారని మోడీ నాయకత్వంలోనే దేశం అభివృద్ధి పయనంలో సాగుతుందని దృఢ సంకల్పంతో బీహార్ ఎన్నికలలో బిజెపి పార్టీ మద్దతు దారులకు పట్టడం కట్టడం ఇందుకు నిదర్శనం అన్నారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు..

## హరిత గ్రామాల కోసం వివోఏ, ఎస్‌హెచ్‌జి సభ్యులకు శిక్షణ
### సుస్థిర అభివృద్ధి లక్ష్యాల అవగాహనలో ఎంపీడీవో రఘురాం..



**వల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎల్ ఎస్ డి జి ఎస్ థీమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజెస్ పై విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్ ( వివోఏస్ ) ఎస్‌హెచ్‌జి సభ్యులకు శిక్షణను నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి వసతి, పరిశుభ్రత, పచ్చదనం వంటి అంశాలు నిరంతరం కొనసాగాల్సిన ప్రక్రియలు సుస్థిరత లక్ష్యాల్లో భాగంగా పరిశుభ్రమైన, హరిత గ్రామాల నిర్మాణం ప్రతి గ్రామస్థాయి సిబ్బందికి బాధ్యత అని తెలిపారు, తడి - పొడి చెత్త వేర్వేరు సేకరణ, వాటి నిర్వహణ, వర్మీ కంపోస్ట్ తయారీ పద్ధతులపై వివోఏలు, ఎస్‌హెచ్‌జి సభ్యులకు విశదంగా అవగాహన కల్పించారు, గ్రామాల్లో చెత్త నిర్వహణను శాస్త్రీయంగా చేపడితే పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వి. శ్రీధర్, ఏఓ స్వర్ణలత, రిసోర్స్ పర్సన్ రాఘవ రెడ్డి, గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు..

## లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం ఫోటోగ్రాఫర్‌కు గాయాలు



**పులివెందుల మేజర్ న్యూస్:** లింగాల మండలం పెద్ద కుడాల గ్రామ సమీపంలో శుక్రవారం సాయంత్రం లారీని ద్విచక్ర వాహనం ఢీకొంది. లింగాల గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ నారాయణ పనుల నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి సొంత గ్రామానికి వెళుతుండగా పార్నపల్లి నుంచి పులివెందుల కోస్తున్న లారీ వెనుక భాగంలో ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో ఫోటోగ్రాఫర్ నారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం 108 వాహనంలో పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ కు రిఫర్ చేశారు

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే సంబరాలు

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమం లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల (అటానమస్) 20 సంవత్సరాల కళాశాల పార్టీ సెలబ్రేషన్స్ స్థానిక రాయల్ కౌంటి రీసార్ట్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యోగివేమన యూనివర్సిటీ కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ నుంచి డాక్టర్ ఏజి దాము, కడప శ్రీహరి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ మాట్లాడుతూ కళాశాల ప్రారంభించి 20 సంవత్సరాలు అయిందని, ఈ 20 సంవత్సరాలలో కళాశాల అటానమస్ హోదా పొందిందని, అటానమస్ అయిన తర్వాత జరుగుతున్న ఈ అకాడమిక్ ఇయర్లో మొదటి సంబరం ఇది కావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ ఏజీ దాము మాట్లాడుతూ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల 20 సంవత్సరాలలో అటానమస్ కావడం ప్రొద్దుటూరులో మొట్టమొదటి అటానమస్ కాలేజీ గా ఉండడం చాలా సంతోషకరంగా ఉందని, విద్యార్థినీ విద్యార్థుల కోసం ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి విద్యార్థిని విద్యార్థులకు ఉపయోగపడే ప్రోగ్రామ్స్ ఇక్కడ కండక్ట్ చేయడం చాలా మంచి విషయమని అభినందించారు. శ్రీహరి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జి సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుండి దేశ్పాండే స్కిల్స్ వారితో విద్యార్థినీ విద్యార్థులు మరింత మెరుగుపడేలా శిక్షణ ఇవ్వడం




జరుగుతుందని తెలియజేశారు. కళాశాల డైరెక్టర్ పృథ్వి నారాయణ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థిని విద్యార్థులకు ఈ వయసు చాలా కీలకమైనదని, ఈ వయసులోనే మంచి క్రమశిక్షణతో భవిష్యత్తుకు కార్యాచరణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శారద భవాని, హెచ్ ఓ డి లు రామ్మోహన్, మౌనయ్య, నరసింహ, సలీం, దావీద్, గౌరీ శంకర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలు దైవ భక్తిలో ఎదగాలి



**కడప టౌన్, మేజర్ న్యూస్:-** నగరంలోని 48 డివిజన్ కృపా కాలనీ నందు ఉన్న ప్రార్ధన మందిరంలో పాస్టర్ పి.మహేష్ కుమారుడు బ్రదర్ పి.రవితేజ చిల్డ్రన్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిల్లలను ఉధ్యేశించి విద్యతో పాటు దైవ భక్తిలో ఎదగాలని సూచించారు. అదే విధంగా పిల్లలు చిన్న వయస్సు నుంచే పెద్దల పట్ల గౌరవం, తల్లి దండ్రులను ప్రేమిస్తూ, ఉపాధ్యాయుల మాట వింటూ సమాజంలో మంచిగా మెలగాలని ఉధ్బోదించారు.ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని పిల్లలకు అవగాహన కల్పించారు. అందరిపై యేసు క్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉండాలని పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ, రవితేజ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో రోజా, కీర్తన, శాంతిరాజు, చిన్నారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో బాలల దినోత్సవం



**వల్లూరు మేజర్‌న్యూస్ :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం వల్లూరు శాఖ గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, జోహార్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎంపీపీ స్కూల్ హెడ్మాస్టర్ ఎం, శ్రీనివాసులు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల దినోత్సవ శుభాకాంక్షలు మీరు చదువులో శ్రద్ధ వహించి దేశ సేవలో నిమగ్నమైన, మంచి పౌరులుగా ఎదగాలన్నారు, నెహ్రూ జయంతి సందర్భంలో చదువుకు ప్రాధాన్యం ఇచ్చి, సద్గుణాలు కలిగి వృద్ధి చెందండి అని సూచించారు, అనంతరం గ్రంథాలయ అధికారిని వెంకటేశ్వరమ్మ విద్యార్థులకు గ్రంథాలయ సేవల ప్రాధాన్యత, చదువు సాధనలో గ్రంథాలయాలు ఎలాంటి సహాయం అందిస్తున్నాయో వివరించారు, ఈ కార్యక్రమంలో స్థానిక విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..

## ఎన్జీవో హోం లో సహకారం లభించడం ఆనందకరం

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఎన్జీవో హోం లో తనకు అన్ని రకాలుగా ప్రతి ఒక్కరి నుండి సహకారం లభించడం ఆనందకరమని రాష్ట్ర ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ప్రొద్దుటూరు అధ్యక్షులు కేజే రఘురామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ తాను ఎన్జీవో హోం లో తొలుత 2009లో లో వెంకటేశ్వర రెడ్డి ప్యానెల్ తరఫున వైస్ ప్రెసిడెంట్ గా, తర్వాత 2013లో ట్రెజరర్ గా ఏకగ్రీవంగా, తర్వాత 2016లో ఎలక్షన్స్ ద్వారా ప్రెసిడెంటుగా మంచి విజయంతో గెలుపొందానని వివరించారు. అప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు 15 సంవత్సరాలు ఎన్జీవో హోం లో రేనోవేషన్ ద్వారా చాలా కార్యక్రమాలు చేశానని, సర్వీస్ విషయంలో ఎంతో మంది ఉద్యోగులకి నిస్వార్థంగా పనిచేసే ఉద్యోగుల దగ్గర మంచి పేరు సంపాదించుకున్నానని తెలిపారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో మూడు సార్లు ఎలక్షన్స్ ద్వారానే గెలిచానని, అలాగే పెన్షనర్స్ దగ్గర వారు మూడు సార్లు ఎన్నికలు పెట్టుకుంటే మంచి కార్యవర్గానికి సపోర్ట్ చేసి గెలిపించుకొని వారి మనసులో స్థానం సంపాదించు కున్నానని, అలాగే కడప హౌస్ బిల్లింగ్ సొసైటీ కానీ ప్రొద్దుటూరు హౌస్ బిల్డింగ్ సొసైటీ ఎన్నిక లలో రెండుసార్లు ఎలక్షన్స్ ద్వారా వారిని గెలిపించడం జరిగిందని, ఇక ప్రొద్దుటూరు హౌస్ బిల్డింగ్స్ సొసైటీ ద్వారా గత 40 సంవత్సరం నుంచి పెండింగ్లో ఉన్న భూమిని దాదాపు 248 మందికి ఒక్కొక్కరికి నాలుగు సెంట్లు చొప్పున రిజిస్టర్ చేయించి వారి మనసులో కూడా చెరగని ముద్ర వేయించుకున్నానని వివరించారు. కొంతమందికి ప్రమోషన్స్ ఇప్పించడం కూడా జరిగిందని, చాలామందికి ట్రాన్స్ఫర్ విషయంలో వారి సర్వీస్ విషయంలో కూడా చాలా చక్కగా వారికి సేవ చేసి లబ్ధి చేయడం జరిగిందని, ఇక సచివాలయం ఎంప్లాయిస్ విషయానికొస్తే రాష్ట్రంలోనే మొదటిగా 2023 నుండి సభ్యత్వం కట్టిస్తూ దాదాపు 900 మంది సచివాలయ ఉద్యోగులను ఎన్జీవో సంఘంలో సభ్యులుగా చేర్చడం జరిగిందని గుర్తు చేశారు. వారి చేరికల వలన ప్రొద్దుటూరు ఏపీ ఎన్జీవో సంఘం1099 మందితో దాదాపు 440 మంది ఎన్జీవో సమాచారం మాస పత్రికలో చేరడం వలన చాలా బలంగా ఉందన్నారు. సచివాలయ ఉద్యోగులకి స్థానికంగా జరిగిన కొన్ని సమస్యల మీద కూడా ఎప్పటికప్పుడు స్పందిస్తూ వారి మన్ననలను కూడా పొందానని, ఇవన్నీ కూడా ఏపీ ఎన్జీవో సంఘంలో అధ్యక్షునిగా ఉండడం వల్ల జరిగిందని, కావున నాకు తోడ్పాటు అందించిన అప్పటి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు, ప్రస్తుతం



ఉన్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అలపర్తి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రమణ, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రొద్దుటూరు లో తమ కార్యవర్గ సభ్యులు, గురువులతో సమానమైన కొంతమంది విశ్రాంత ఉద్యోగులు తన తాలూకా పరిధిలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్స్ అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగస్తులకు సంబంధించి చాలా విషయాలు ఇంకా పెండింగ్లో ఉన్నాయి పిఆర్సి అరియర్స్ అయితేనేమి సరెండర్ లీవ్ ఎన్కాష్మెంటు ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులకు నోచినల్ ఇంక్రిమెంట్స్ ప్రమోషన్స్ పెండింగ్ లోనే ఉన్నవి ఇవన్నీ కూడా రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న విద్యాసాగర్ నాయకత్వంలో త్వరలో వస్తాయనే ఆశాభావం ఉద్యోగులలో నెలకొందని స్పష్టం చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ అయ్యే లోపల కనీసం రెండు ప్రమోషన్స్ అయినా ఉండాలని చాలా సార్లు మాట్లాడడం జరిగిందని, కానీ గత 35 సంవత్సరముల నుండి ఆప్తాల్మిక్ ఆఫీసర్స్ గా పనిచేస్తూ సింగల్ క్యాడర్ తోటే ఇప్పటికే చాలామంది రిటైర్ కూడా అయిపోయారని, ప్రమోషన్స్ కోసం గత పది సంవత్సరాల నుండి ఎంతగా ప్రయత్నం చేసినా ఫలించడం లేదని తెలిపారు. కావున ప్రస్తుత ముఖ్యమంత్రి దయచేసి తమ కేడర్ను గుర్తించి ఒక ప్రమోషన్ ఛానల్ అయినా కల్పించాలని కోరారు.

# వైద్య సిబ్బంది సమన్వయంతో పని చేయాలి

### పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై వైద్యాధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** గ్రామ స్థాయిలో వైద్యారోగ్య శాఖలో వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ.. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సభా భవన్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు, డిసిహెచ్ ఎస్ డా. హిమదేవి లతో కలిసి.. వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని.. వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ ప్రతినెలా కీ పెర్ఫార్మెన్స్ ఇండికెటర్లలో.. సెప్టెంబర్ మాసానికి గాను అన్ని పారామీటర్లలో వైఎస్ఆర్ కడప జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచిందని.. అందుకు గాను జిల్లా వైద్యాధికారులందరికీ అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో.. జిల్లాలో వైద్య సేవలు మరింత మెరుగుపరచాలన్నారు. ముఖ్యంగా గర్భిణీల ఆరోగ్య స్థితిపై సచివాలయ ఏ.ఎన్.ఎం., ఆశా వర్కర్, అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెండవ ప్రధాన్యతగా బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా పోషకాహార లోపం, మాల్ న్యూట్రిషన్ పిల్లలు గానీ, రక్త హీనతతో మహిళలు గానీ కనిపించకూడదన్నారు. సచివాలయ స్థాయి నుండి మండల స్థాయి వరకు కుడా వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యాధికారులు క్రమం తప్పకుండా ప్రతిరోజు విదులకు హాజరవుతూ.. క్రింది స్థాయి సిబ్బందిని కూడా సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధులకు సరిగా హాజరవ్వని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందే వైద్య సేవలు, వైద్యాధికారుల పనితీరు, ఆరోగ్య కేంద్రాల్లో ఓపి ల నమోదు సంఖ్యను పెంచేలా చూడాలన్నారు. గ్రామాల్లో కమ్యూనల్ డిసీజెస్ కంట్రోల్, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ప్రోత్సహించడం, సుఖ ప్రసవాలు చేయడం, ప్రణాళికా ప్రకారం ఇమ్మునైజేషన్ వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం, మాతృ, శిశు మరణాల సంఖ్యను తగ్గించడం, 104 వాహనాల షెడ్యూలు, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు, ఆరోగ్యశ్రీ పథకం అమలు, ఆయుష్మాన్ భారత్ అమలు తదితర ఆరోగ్య సేవలపై వైద్యాధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. గ్రామ సచివాలయం వారీగా జన సంఖ్యను పరిగణలోకి తీసుకుని.. వయస్సు వారీగా వివిధ రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించాలన్నారు. ఏఎన్ఎం, ఆశ, సిహెచ్ఓ లతో ప్రతివారం సమావేశం ఏర్పాటు చేసుకొని ఆరోగ్య కేంద్రాల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై తగు సూచనలు చేయాలని చెప్పారు. ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వచ్చిన రోగులతో ఆప్యాయంగా పలకరించి వైద్య సేవలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో ముందుగా మాతృమరణాల నియంత్రణ కమిటీ సమావేశంలో సమీక్షిస్తు.. జిల్లాలో మాతృమరణాల రేటును జీరో శాతానికి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డిప్యూటీ డిఎంహెచ్ఓలు, ప్రోగ్రాం ఆఫీసర్లు, మండల నోడల్ అధికారులు తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

## పిల్లల చిరునవ్వుల్లోనే దేశ భవిష్యత్

### జనసేన నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** పిల్లల చిరునవ్వుల్లోనే దేశ భవిష్యత్ దాగి ఉందని జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక పరమేశ్వర పాఠశాలలో పండిట్ నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన పిల్లలతో మమైకమై నెహ్రూ ఆశయాలను పంచుకున్నారు. చిన్నారులు దేశ నిర్మాణంలో తమ పాత్రను గుర్తించి క్రమశిక్షణ, సేవా భావంతో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీహార్ ఎన్నికల విజయం, సుపరిపాలనకు నిదర్శనం

### బిజెపి నాయకురాలు పి.సుష్మా



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** బీహార్ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం దేశాభివృద్ధికి, సుపరిపాలనకు నిదర్శనం అని బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా అన్నారు. శుక్రవారం స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఆమె విషయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమన్నారు. దీన్ని బీహార్ రాష్ట్ర ప్రజలు గుర్తించి ఘన విజయాన్ని అందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ తరహాలోనే బీహార్ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్ కోసం పోటెత్తారన్నారు. ఓవైపు ప్రతిపక్ష పార్టీలు ఓటు చోరి ఆరోపణలు, పాదయాత్రలు సాగించినప్పటికీ ప్రజలు కూటమికే పట్టం కట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 1098 చైల్డ్ హెల్ప్ లైన్ పై అవగాహన



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో 1098 చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా తాళ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత పాల్గొని మాట్లాడారు. ఐక్యరాజ్య సమితి పిల్లలకు జీవించే, రక్షణ, భాగస్వామ్య, అభివృద్ధి చెందే హక్కులను కల్పించినట్లు వెల్లడించారు. వీటిని సంరక్షించే బాధ్యత తల్లిదండ్రులు, సమాజం, ప్రభుత్వం మీదా ఉన్నాయన్నారు. పిల్లలపై ఏవిధమైన రక్షణ పొందేందుకు 1098 చైల్డ్ హెల్ప్ లైన్ కి కాల్ చేయవచ్చున్నారు. బాల్య వివాహాలు, చదువు మధ్యలో ఆపిన వారి సమస్యలు, ఆడపిల్లలకు పోకిరి పిల్లలతో ఎదురయ్యే వేధింపులు తదితర అంశాలపై టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలన్నారు. అలాగే హెచ్ఎం రవికుమార్ మాట్లాడుతూ పిల్లలకు చదువు చాలా అవసరమని, దీన్ని మధ్యలో మాని వేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, సాంబ శివయ్య, చంద్రమోహన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుభద్రమ్మ, అంగన్వాడీ కార్యకర్త కళావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ వెంకటాపురంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం లో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం పాలకొండు రాజశేఖరరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులంటూ విద్యార్థులకు అర్థమయ్యేలాగా నెహ్రూ గురించి ఆయన గొప్పతనాన్ని వివరించారు విద్యార్థులు దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణను కలిగి ఉండి సమాజంలో చెడుకు దూరంగా ఉండాలని మంచిగా చదువుకోవాలన్నారు విద్యార్థుల పైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పర్యవేక్షణ ఖచ్చితంగా ఉండాలని కోరారు అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్న, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కోడికూతల శివ, గంపల మునెయ్య, డీలర్ ఎల్లయ్య, మల్లెం కొండయ్య, అశోక్, పరశురాముడు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సహకార వారోత్సవాలు



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** అఖిలభారత 72వ సహకార వారోత్సవాలను శుక్రవారం పిటంగుటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో చైర్ పర్సన్ ఖాదర్ భాషఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సహకార వారోత్సవాల ఆవశ్యకతను వివరించారు ఈ సందర్భంగా సహకార సంఘం జెండాను ఆవిష్కరించారుసహకార సంఘాలను బలోపేతం చేసేందుకు రైతులు ప్రజల సహకారం అవసరమన్నారు ఈ వేడుకల్లో డైరెక్టర్లు వెంకటేశు కొండారెడ్డి సహకార సంఘం సీఈవో సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థలకు సిద్ధం కావాలి :బిజెపి



**కాశినాయన మేజర్‌న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కడప జిల్లాలోని అన్నీ మండలాల్లో,పంచాయతీ లలో భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తోందని, అందుకు కార్యకర్తలు, నాయకులు సంసిద్ధం గా ఉండాలని బిజెపిజిల్లాఅధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. కడపజిల్లా కాశినాయన మండలం గంగనపల్లె గ్రామంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బీజేపీ పార్టీ గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో ప్రతి ఓటరు ను,కార్యకర్తలను బీజేపీ పార్టీలోకి ఆహ్వానించి అందరిలో చైతన్యం కలిగించి పునాదులు వేయాలన్నారు.ఇప్పటి నుండి ప్రతి రోజు కార్యకర్తలతో ప్రజల వద్దకు వెళ్లి,ప్రజా సమస్యలను తెలుసుకొని,వాటిని పరిష్కారం చేసే దిశగా అడుగులు వేయాలన్నారు.. బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలుపొందడంతో సంబరాలు నిర్వహించారు.

**బీజేపీ కాశినాయన మండల అధ్యక్షుడుగా నారాయణరెడ్డి**

బీజేపీ పార్టీ కాశినాయన మండల అధ్యక్షుడు గా వరికుంట్ల గ్రామానికి చెందిన బిజీవేముల నారాయణరెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ నన్ను బీజేపీ మండల అధ్యక్షుడు గా ఎన్నిక చేసినా పై మరింత బరువు పెట్టారని,నా భాద్యత ను ఎలాంటి ఒమ్ము చేయకుండా నిర్వర్తించి,కాశినాయన మండలంలో బిజెపి పార్టీ బలోపేతం చేస్తామన్నా రు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి విజయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు సీనియర్ నాయకులు పుప్పాల శ్రీనాథ్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీను , బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తుప్పులూరి రామ సుబ్బారెడ్డి,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ ,అసెంబ్లీ కన్వీనర్ కో కన్వీనర్ పల్లంశెట్టి పందరి , బిజెపి నాయకులు బసిరెడ్డి భాస్కర్ రెడ్డి వంకెల వెంకట రమణారెడ్డి ,ఎదురు భాస్కర్ రెడ్డి , ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణ చారి, పోరుమళ్ళ మండల అధ్యక్షుడు నాగేంద్ర బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.